# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 7 ఆగస్టు 2025 | ■ 15 పేజీలు


3



## అభివృద్ధి పనులు వేగిరం చేయాలి

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ■ సింగరేణి సీఎస్ఆర్ పనులపై సమీక్ష

14





# చేనేతకు చేవ

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ స్వరాష్ట్రంలో మారిన నేతన్నల బతుకులు ■ చేనేత కార్మికులకు అండగా కాంగ్రెస్ సర్కారు ■ నాడు దుర్భర పరిస్థితి

■ నేడు నేత కుటుంబాల్లో వెలుగులు ■ సామాజిక భద్రత కోసం చేయూత ■ నేతన్న బీమా, రుణమాఫీ పథకం..

■ మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో 1949లో చేనేత సహకార సంఘం ఏర్పాటు ■ నేడు జాతీయ చేనేత దినోత్సవం

ఉమ్మడి రాష్ట్రంలో చేనేత కార్మికుల ఇంట వినిపించిన ఆకలి కేకలు ఆనాటి దుర్భర పరిస్థితులను తేటతెల్లం చేస్తాయి. చేతిలో కళ ఉన్నా, చేసేందుకు పని దొరుకని పరిస్థితి. సమైక్య పాలకులు పట్టించుకోక, నాటి ప్రభుత్వాల నుంచి కనీస సాయం అందక నేతన్న బతుకుకు ఆధారమన్నదే లేకుండా పోయిన దుస్థితి. కుటుంబాలను పోషించుకోలేని దయనీయ స్థితిలో నేసిన నూలే ఉరిపోగై నేతన్న కుత్తికకు వేలాడేది. నేడు సర్కారు తోడ్పాటుతో చేనేత కార్మికులు సొంతూళ్లోనే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. గతంలో తీసుకున్న రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తుండటం వారికి ఊరటనిచ్చింది. ప్రభుత్వ నిర్ణయాలతో వస్త్రాలు నేస్తున్న కార్మికులకు చేతినిండా పనితో పాటు కుటుంబానికి భరోసా లభిస్తోంది. చేనేతకు చేయూత, నేతన్నకు బీమా పథకాలు ఆర్థిక తోడ్పాటుతో పాటు భద్రత ఇస్తున్నాయి. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా 'ప్రభాత సమాచారం' కథనం..

15



### డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే

## తెలంగాణ అభివృద్ధి

■ ప్రాణహిత డీపీఆర్ ఇస్తే నిధులివ్వడానికి కేంద్రం సద్ధం

■ కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలి

■ ప్రాజెక్టుల పేరుతో అక్రమాలకు పాల్పడ్డ బీఆర్ఎస్

■ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

■ స్థానిక ఎన్నికల కోసమే జీవో 49 తాత్కాలిక నిలిపివేత

■ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి బుధవారం అయన రావడంతో బీజేపీ శ్రేణులు అయనకు ఘనస్వాగతం పలికారు. పట్టణంలో బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్, కుమరంభీం విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ పాలకులు 60 ఏళ్లలో చేయని అభివృద్ధిని పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసిందన్నారు. పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపారన్నారు. 11ఏళ్ల మోదీ పాలనలో తెలంగాణకు 12 జాతీయ రహదారులు మంజూరయ్యాయన్నారు.

4



### విద్యార్థులు ఉన్నత విద్యపై

## దృష్టి సారించాలి

■ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు సామర్థ్యాలు అభ్యసన ఫలితాల సాధనకు తొలిమెట్టు..

■ రత్నాపూర్ కాండ్లి పాఠశాలను తనిఖీ చేసి.. విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్..

■ పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి

■ నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి జడ్పీ హైస్కూల్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించి, విద్యార్థుల హాజరుతో పాటు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ పాఠాలు చదివించి, లెక్కలు చేయించి స్వయంగా భోజనం వడ్డించారు.

### రైస్ మిల్లర్లపై క్రిమినల్

## కేసులు నమోదు

15లో

■ ధాన్యం అక్రమ విక్రయానికి పాల్పడిన చర్యలు తప్పవు

■ మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

2



### గుండెపోటుతో నెన్నెల తహసీల్దార్

## జ్యోతి ప్రియదర్శిని మృతి

నెన్నెల మండల తహశీల్దార్ జ్యోతి ప్రియదర్శిని మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. తాను గత కొద్ది రోజులుగా స్వల్ప అస్వస్థతకు గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నస్పూర్ నివాసంలో గుండెపోటు రావడంతో తక్షణమే ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.

## విద్యా బోధన సాగేదెలా?

■ అక్కడ విద్యార్థులు ఉన్నారు.. ఉపాధ్యాయులే లేరు..!

■ బడికి తాళం వేసి గ్రామస్థులు, విద్యార్థుల నిరసన

బడిలో పాఠాలు బోధించే.. ఉపాధ్యాయులు ఉంటేనే విద్యార్థులకు మెరగైన విద్య బోధన అందుతుంది. కానీ ఇక్కడి సమస్య చూడానికి విరుద్ధంగా ఉంది. పాఠశాలలో దాదాపుగా 55 మంది విద్యార్థులు పాఠశాలకు రోజు హాజరైతున్నారు. కానీ విద్యార్థులకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు ఒక్కరే ఉండడంటో సరైన విద్య బోధన అందడం లేదని నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సంఘ్వి గ్రామస్తులు బుధవారం విద్యార్థులతో కలసి పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

వివరాలు 2లో







## వన మహోత్సవంలో జిల్లాకు
# కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమ హెూత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైనతాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మహిళలు, పిల్లల సంక్షేమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఎ. పి. ఓ. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడికి తాళం వేసి గ్రామస్తులు, విద్యార్థుల నిరసన..!



**కుభీర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బడిలో పాఠాలు బోధించే.. ఉపాధ్యాయులు ఉంటేనే విద్యార్థులకు మెరగైన విద్య బోధన అందుతుంది. కానీ ఇక్కడి సమస్య చూడానికి విరుద్దంగా ఉంది. పాఠశాలలో దాదాపుగా 55 మంది విద్యార్థులు పాఠశాలకు రోజు హాజరైతున్నారు. కానీ విద్యార్థులకు పాఠాలు బోదించే ఉపాధ్యాయులు ఒక్కరే ఉండడంటో సరైన విద్య బోధన అందడం లేదని కుభీర్ మండలంలోని సంఘ్వి గ్రామస్తులు బుధవారం విద్యార్థులతో కలసి గ్రామస్తులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయులు మాత్రమే ఉండడంతో చేసేది ఏమి లేకపోతే గ్రామస్తులందరు కలిసి ఇద్దరు విద్య వాలంటరీలను గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగించడంతో వారికి గౌరవ వేతనం అందించడంలో ఆర్థిక భారము తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయం పై మండల విద్యాధికారి విజయ్ కుమార్‌ను వివరణ కోరగా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా అందులో నుంచి ఒక్క ఉపాధ్యాయురాలు మెటర్నిటి సెలువులో ఉన్నారు. ఒక్కరు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సమస్యనుపై అధికారుల వద్దకు తీసుకు వెళ్లి పక్క పాఠశాల నుంచి రెండు రోజుల్లో ఒక్క ఉపాధ్యాయుడిని నియమిస్తామని తెలిపారు.



## కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు
### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రోజే తాము చెప్పామని గుర్తుచేశారు. బీసీ బిల్లులో ముస్లిం రిజర్వేషన్ ఉంటే కేంద్ర ప్రభుత్వం.. ఈ బిల్లును అమలు చేయడానికి ఒప్పుకోదని స్పష్టం చేశారు. బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని కాంగ్రెస్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారని.. రెండు సంత్సరాలు అయిన ఒక్క పైసా కూడా ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో పాయల్ శంకర్ విలేకరులతో మాట్లాడారు. రూ.20 వేల కోట్లు బీసీలకు ఇవ్వడానికి ఏషెడ్యూల్ అడ్డువస్తుందో చెప్పాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిలదీశారు. రాహుల్‌గాంధీ దేశం అంతా తిరుగుతూ తెలంగాణ బీసీలకు 42శాతం అమలు చేస్తున్నామని గొప్పగా చెబుతున్నారని... కానీ తెలంగాణలో ఎక్కడ ఎప్పుడు అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్‌కు ఏనాడూ బీసీని ముఖ్యమంత్రిని చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదని నిలదీశారు. ముస్లింలకు పదిశాతం కట్టబెట్టడానికే కాంగ్రెస్ డ్రామాలు చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అందుకే అక్బరుద్దీన్, అసదుద్దీన్ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారా..? అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో కాంగ్రెస్ ఏనాడూ 20 మంది బీసీలకి మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా 42శాతం బీసీల కోసం కాదని విమర్శించారు. ముస్లింలకి పదిశాతం ఇచ్చి బీసీల హక్కులను కాంగ్రెస్ నేతలు దోచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో బీసీ బిల్లు గురించి కాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు.

### అవయవ దానానికి
## ముందుకు వచ్చిన 155 మంది
### అభినందించిన మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, గజేంద్ర నాయుడు జయంతి సందర్భంగా 155 మంది అవయవ దానం చేయడానికి ముందుకు వచ్చిన వారిని అభినందించారు. అవయవ దానంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అవయదానంతో మరొకరికి ప్రాణదానం చేసిన వారుత అవుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, రాకేష్ పాల్గొన్నారు.

### గుండెపోటుతో నెన్నెల తహసీల్దార్
## జ్యోతి ప్రియదర్శిని మృతి
### ఇటీవలే పదోన్నతి.. అంతలోనే విషాదం



**నెన్నెల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండల తహశీల్దార్ జ్యోతి ప్రియదర్శిని మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. తాను గత కొద్ది రోజులుగా స్వల్ప అస్వస్థతకు గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నస్పూర్ నివాసంలో గుండెపోటు రావడంతో తక్షణమే ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. జ్యోతి ప్రియదర్శిని గతంలో బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో కార్యనిర్వాహక అధికారి (ఏవో)గా సేవలందించారు. ఇటీవలే పదోన్నతితో జూలై 9న నెన్నెల తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. తక్కువ కాలంలోనే ఆమె సేవలు ప్రజలకు చేరువయ్యాయి. అధికారవర్గాల్లో మంచి పేరొందిన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు ఆమె. జగిత్యాల జిల్లాకు చెందిన ఆమె మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఆమె మరణవార్త బుధవారం తెల్లవారుజామున తెలియగానే సహచర అధికారులు, సిబ్బంది ఆమె నివాసానికి చేరుకున్నారు.

## ఆధార్ కార్డును అప్డేట్ చేయలేదని.. ఫ్రీ టికెట్ ఇవ్వని కండక్టర్



**ముథోల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఆధార్ కార్డును అప్డేట్ లేదని,ఫ్రీ టికెట్ విషయంలో అర గంట పంచాయతీ జరిగిన ఘటన భైంసా మండలం లో చోటుచేసుకుంది. భైంసా నుంచి నిజామాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో దాదాపు 20 మంది మహిళలు ప్రయాణించగా, ఆధార్ చూయించి ఫ్రీ టికెట్ అడిగిన మహిళలకు,ఆధార్ కార్డుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉందని,ఆ మహిళకు కండక్టర్ టికెట్ ఇవ్వలేదు. దీంతో భైంసా మండలం దేగాం వద్ద బస్సును అరగంట పాటు ఆపి కండక్టర్‌తో గొడవకు దిగారు. అరగంట సేపు బస్సు రోడ్డు మీద నిలిచి ఉంది.




# కార్మికుల ప్రాణాలంటే పట్టింపు లేదా.?

- రక్షణ చర్యలు చేపట్టడంలో యజమాన్యం విఫలం
- పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కరవు
- ప్రమాదల నివారణకు సిఎండీ జోక్యం చేసుకోవాలి
- జీఎం కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

**మందమర్రి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలోని ముందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులు విధి నిర్వహణలో అనేక ప్రమాదాలు జరిగి మరణించడం, గాయలపాలవుతున్నప్పటికీ సింగరేణి యజమాన్యం రక్షణ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి సింగరేణి తీరుపై మండిపడ్డారు. సింగరేణిలో రక్షణ చర్యలు చేపట్టాలని కార్మికుల పని స్థలాలలో సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గని ప్రమాదాలలో కార్మికుల మృతితో ఆప్తులను కోల్పోయిన వారి కుటుంబాలు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్నప్పటికీ కార్మికుల ప్రాణాలను కాపాడడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బొగ్గు ఉత్పత్తి, లాభాలపై చూపిన శ్రద్ధ కార్మికుల ప్రాణాలను కాపాడటంలో, రక్షణ వ్యవస్థను పటిష్టం చేయడంలో చూపడం లేదని, రక్షణ సూత్రాలను యాజ మాన్యం పాటించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశాల్లో కార్మికుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని, కాల పరిమితి ముగిసి చెడిపోయిన యంత్రాలతో పని చేపిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గని ప్రమాదాలు, కారణాలు, రక్షణ వ్యవస్థ పని తీరుపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, జాగ్రత్తల కోసం తక్షణమే అన్ని పర్మనెంట్, కాంట్రాక్టు యూనియన్లతో, నిపుణులతో,సీనియర్ కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలకు బాధ్యులుగా స్థానిక అధికారి,సేఫ్టి అధికారి, ఏరియా జనరల్ మేనేజర్లపై చర్యలు తీసుకోవాలనీ, డీజీఎంఎస్ తో జరిగే త్రిసభ్య కమిటి సమావేశంలో అన్ని కార్మిక సంఘాలను, కాంట్రాక్టు కార్మిక సంఘాలను పిలవాలనీ, ప్రతిషిఫ్ట్‌లో సెఫ్టి అధికారులను నియమించి, పని ప్రదేశాల్లో పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవాలనీ, ప్రతి విభాగం వద్ద ప్రాథమిక వైద్యంతో పాటు, అంబులెన్స్‌లు, స్ట్రేచ్చర్లు, ఆక్సిజన్, ఫస్ట్ యిజ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి, రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రిలల్లో అన్ని రకాల వైద్య నిపుణులతో పాటు, తగినంత సిబ్బందిని నియమించాలనీ, ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ తో పాటు డాక్టర్లను ప్రమాదం జరిగిన ప్రాంతానికి పంపించాలనీ, కార్మికుల రక్షణ సంక్షేమానికి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పరు డిమాండ్లతో వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, బోడెంకి చందు, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, గోమాస అశోక్, సామల ఉమారాణి, నాయకులు దాగం శ్రీకాంత్, మహేందర్, సిడాం సమ్మక్క, బిరమాదేవి, నిర్మల, సిడాం జంగుబాయి, కె రాజేశం, రాజలింగు, పోశం తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాన్ని వేగంగా, నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

# 49 జీవోను తెచ్చింది వాళ్లే.. నిలుపుదల చేసింది వాళ్లే

## ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్



**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని, 49 జీవోను తెచ్చింది వాళ్లే.. నిలుపుదల చేసింది వాళ్లే అని ఎంపీ గొడం నగేష్ హాట్ కామెంట్స్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ప్రతిపాదన చేసిన కాంగ్రెస్, స్థానిక ప్రజా ప్రతినిధులను సంప్రదించకుండా ఏక పక్షంగా 49 జీవో అమలు చేసి,కేంద్రం మీద బురదజల్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పుడు జీవో నిలుపుదల పేరుతో డ్రామా చేస్తోందన్నారు.టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఏర్పాటుతో దాని పరిధిలో ఉన్న 339 గ్రామ ప్రజలు అన్ని విధాలుగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని వేంటనే 49 జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ డ్రామాలు




## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు

**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బీసీ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని బీజేపీ స్టేట్ చీఫ్ రామచంద్ర రావు అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో అప్పుడు ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పుడు బీసీలకు 32 శాతం మిగతా 10 శాతం ముస్లింలకు ఇస్తామని ఓబీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇస్తామని అప్పుడు కాంగ్రెస్ ఈ మాట చెప్పలేదన్నారు. అసలు కాంగ్రెస్‌కు ఓబీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇష్టంలేదని, అందుకే కాలయాపన చేస్తూ రాష్ట్రపతి, ప్రధాన సమయం ఇవ్వడం లేదని చెప్పి, బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని.. అసలు వారికి రాహుల్ గాంధీ సమయం ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో పెడితే బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పుకొచ్చారు. బీసీ బిల్లు గురించి కాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు.



# ఆచార్య జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ సైద్ధాంతిక కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. దురదృష్టవశాత్తు స్వరాష్ట్ర సాధనను ఆయన చూడలేకపోయారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేలాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఎంతగానో కృషిచేశారని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమకారునిగా, రచయితగా, ఎన్నో ఉన్నత చదువులు చదివిన మేధావిగా సుపరిచితులు అని చెప్పారు. కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, బీసీ సంక్షేమ అధికారి శ్రీని వాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఏవో సూర్యా రావు, డీఐఈవో పరుశురాం, మెప్మా పిడి సుభాష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో సి.ఎస్.ఆర్. నిధుల క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నీటిపారుదల, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్, మిషన్ భగీరథ, రోడ్లు-భవనాలు, పంచాయతీ, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి., సింగరేణి (సివిల్) శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి



అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎస్.ఆర్. (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటి) నిధుల కింద సింగరేణికి సంబంధించి జిల్లాలో చేపట్టిన అబివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మురుగు కాలువలు, రహదారులు, చెరువు పూడికలు, ఓపెన్ జిమ్, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి సకాలంలో బిల్లులు సమర్పించాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం అభివృద్ధి పనుల వారిగా ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచంద్రావు, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక స్థాయి విద్యార్థులకు సామర్థ్యాలు

# అభ్యసన ఫలితాల సాధనకు తొలిమెట్టు

- రత్నాపూర్ కాండ్లి పాఠశాలను తనిఖీ చేసి.. విద్యార్థులకు పాఠాలు బోధించి..
- పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామ ప్రభుత్వ జడ్పీ హైస్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించి, విద్యార్థుల హాజరుతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి పాఠాలు చదివించడంతో పాటు లెక్కలు చేయించారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుంచే పకడ్బందీగా సన్నద్ధమవాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన భారత దేశ భౌగోళిక పటాన్ని పరిశీలించి మెచ్చుకున్న కలెక్టర్, ప్రతి పాఠశాలలో ఇలాంటి పటాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలన్నారు. వంటకు కట్టెల పొయ్యి బదులుగా ఎల్పీజీ వాడాలని సూచించారు. వంటగది, డైనింగ్ హాల్, నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థిని అక్షయ కలెక్టర్ ఫోటో ఆధారంగా గీసిన బొమ్మను అందించగా, కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోసిన కలెక్టర్, వాటి సంరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమన్నారు. కిచెన్ గార్డెన్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కూరగాయల విత్తనాలను నాటారు. అక్కడ పండే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. డీఈఓ రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాఉద్యమాల నిర్మాణంలో గద్దర్ పాత్ర ఎనలేనిది




**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ప్రజలను పాలకవర్గాల దోపిడీ, దౌర్జన్యాలపై చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ ఎనలేని పాత్ర పోషించారని టిఎన్‌టియుసి నాయకులు మని రామ్ సింగ్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరాన్ని విప్లవోద్యమం వైపు నడిపించడం లో గద్దర్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం చేశాయని అన్నారు. తెలంగాణ సాధనలో ఆయన ఆట, మాట, పాట ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు నీరటి రాజన్న, ఎఫ్ టియు నాయకులు ఎండి చాంద్ పాషా, టియుసిఐ నాయకులు గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ స్ఫూర్తి ప్రధాత

# ఆచార్య జయశంకర్

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించి ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని అన్నారు. చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకొని తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు-నిధులు-నియామకాలలో అసమానతలను తొలగించేందుకు ప్రజలను చైతన్యపరిచేందుకు పుస్తకాలు రచించారని, తన రచనలతో గ్రామగ్రామన తెలంగాణ వాదాన్ని తీసుకువెళ్ళడంలో కృషి చేశారని అన్నారు. అనంతరం మంగళవారం హఠాన్మరణం చెందిన నెన్నెల మండల తహశిల్దార్ జ్యోతి మృతికి సంతాపంగా అందరు రెడు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్, నార్కోటిక్ డ్రగ్స్‌పై

# విద్యార్థులకు అవగాహన

### బెల్లంపల్లి రూరల్ సీఐ అనోక్

**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, నార్కోటిక్ డ్రగ్స్‌పై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బుధవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బెల్లంపల్లి రూరల్ సీఐ అనోక్ సైబర్ క్రైమ్, నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది, సైబర్ క్రైమ్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించారు. వాట్సాప్ ఫేస్బుక్, ఆన్లైన్లో వచ్చే లింక్స్‌ను క్లిక్ చేయొద్దని కోరారు. లాటరి వచ్చిందని, అకౌంట్ బ్లాక్ అవుతుందని, అప్డేట్ చేయాలని మెసేజెస్ కి రెస్పాండ్ కావద్దని తెలిపారు. సైబర్ క్రైమ్ కి గురి అయితే తీసుకోవాల్సిన జాగ్రతల గురించి ఆయన ప్రత్యేకంగా వివరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఉద్బోధించారు. కార్యక్రమంలో గురజాల ఎస్సై రామ కృష్ణ, కాంపల్ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతుకు అటవీశాఖ నష్టపరిహారం అందజేత



**లక్షెట్టిపేట, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

తలమల అటవీ శివారు ప్రాంతంలో చిరుతపులి దాడిలో లేగదూడ మృతి చెందగా యజమాని పూసం లచ్చుకు బుధవారం అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో రూ.12 వేల నష్టపరిహారం అందించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ కే.అనిత మాట్లాడుతూ... వన్యప్రాణుల దాడుల్లో మృతి చెందిన పశువులకు అటవీశాఖ ఆధ్వర్యంలో వెంటనే స్పందించి పరిహారం అందిస్తున్నామని, వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం లేగదూడ యజమాని పూసం లచ్చు మాట్లాడుతూ తక్షణమే 24 గంటల్లో స్పందించి పరిహారం అందించిన ఫారెస్ట్ డివిజనల్ అధికారి కే.సర్వేశ్వర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ అల్తాఫ్ హుస్సేన్, ఎఫ్ బీవోలు చంద్రశేఖర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి విన్నపాల వెల్లువ



**మందమర్రి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి పట్టణానికి వచ్చిన రామచంద్రరావుకు బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు పట్టణంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన తోళ్లపరిశ్రమ ను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టి స్థానికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ లెదర్ పార్కు సాధన, చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగూరి విజయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. అలాగే పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ జనసేన నాయకులు మాయ రమేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ తోళ్ళ పరిశ్రమను ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పరిశ్రమ ప్రారంభించి స్థానికులకు ఉపాధి కల్పించేలా తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే మున్సిపల్ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి ఎన్నికలు నిర్వహించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న భూ భారతి
# దరఖాస్తులను పరిష్కరించాలి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇప్పటివరకు పరిష్కరించిన భూభారతి దరఖాస్తుల వివరాలను తహసీల్దారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని వారంలోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే, తిరస్కరణకు సంబంధించి కారణాలను తప్పనిసరిగా పొందుపరచాలని తెలిపారు. అన్ని రకాల పౌర సేవలను గుర్తింపు పత్రాలను వెంటవెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా పత్రాల జారీ ప్రక్రియలో ఆలస్యం చేయకూడదని అన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న కుల, ఆదాయ, నివాస, తదితర ధ్రువీకరణ పత్రాల వివరాలను తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని చెప్పారు. కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీని సకాలంలో పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని అన్నారు. సదరు రైస్ మిల్లర్ల ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు వినగాడవద్దని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఆర్ సుదర్శన్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## బీసీ డిక్లరేషన్ కోసం
## పోరాడుతూనే ఉంటాం

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
బీసీ డిక్లరేషన్ కోసం పోరాడుతూనే ఉంటాం జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం దగ్గర 42% బిల్లు పెండింగ్ లో ఉన్న బిల్లును తొందరగా ఆమోదించాలని మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫహీం ఖురేషి తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమాంద్ గ అరహం, ఆదిల్, తదితరులు ఉన్నారు.

## జన్నారంలో భారీ వర్షం

**జన్నారం, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలో భారీ వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో జన్నారంతో పాటు పలు గ్రామాలలో భారీ వర్షం నమోదైంది. మండలంలో వారం రోజులుగా వర్షాలు లేకపోవడంతో ప్రజలు ఎండ తీవ్రత, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. తాజాగా కురిసిన వర్షం పంటలకు ప్రాణం పోసిందని రైతులు తెలిపారు. వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## బీసీ రిజర్వేషన్ల మహాధర్నాలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు నిర్వహించిన మహాధర్నా కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,మంత్రుల తో కలిసి బీసీలకు 42% కోటా కోసం కాంగ్రెస్ మహాధర్నా జంతర్ మంతర్‌లో నిర్వహించిన మహాధర్నాలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 42% బీసీ రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో తెలంగాణ నుండి పలువురు నాయకులు పాల్గొన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి కూడా ధర్నాలో పాల్గొని, బీసీల హక్కుల కోసం తన మద్దతు ప్రకటించారు. బీసీలను న్యాయంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని,42% రిజర్వేషన్ సదుద్దేశంతో, సమానావకాశాల కోసం జరుగుతున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అడ్డాగా నిలుస్తోందన్నారు.



## తల్లిపాలు పసిపిల్లలకు అమృతం లాంటివి



**ఉట్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
తల్లి పాలు పసి పిల్లలకు అమృతం లాంటిదని, ప్రసవం అయిన వెంటనే పిల్లలకు అందించే ముర్రుపాలు ఎంతో శ్రేయస్కరమని సిడిపిఓ అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని శ్యామ్‌పూర్ కేంద్రంలో తల్లిపాల ఆవశ్యకత, ప్రయోజనాలపై సూపర్‌వైజర్ చిత్రకళ, అంగన్వాడి టీచర్ లతో కలిసి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పసిపిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, తల్లిపాల కారణంగా పిల్లలలో రోగనిరోధక శక్తి పెంపొందుతుందని, 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పై తల్లి పాల ప్రభావం అధికంగా ఉంటుందని, పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే ప్రత్యేకమైన పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లలకు పాలు పట్టే విధానాలపై వివరించారు. చిన్నపిల్లల ఆరోగ్యం విషయంలో తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు ఆహారం ఇచ్చే సమయంలో శుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీలు అర్హతకు మంచి
## వైద్యం చేయొద్దు
### డీఎంహెచ్‌ఓ నరేందర్ రాథోడ్

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయొద్దని, పరిమితులకు లోబడి ప్రాథమిక వైద్యం అందించాలని డీఎంహెచ్ఓ డా.నరేందర్ రాథోడ్ సూచించారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని పలు క్లినిక్ లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలువురు ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను మూసివేయాలని నోటీసులు అందజేశారు. అదేవిధంగా నింభందనలు ఉల్లంఘించిన నలుగురు ఆర్ఎంపీలకు రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సాధన,వైసీ శ్రీనివాస్,శ్రీధర్ తదితరులున్నారు.

## జయశంకర్ సార్ జయంతి

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సాగీయ ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తిదాత అని బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ మార్గొండ రాము ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి తొలి మల్లి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం ఇప్పటికీ మర్చిపోలేము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యూ సుభాష్ రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్, జీవన్ రెడ్డీ, మాజీ జడ్పీటీసీ సోన్ మండల, గంగ్రత్ రమేష్, ఖాజా అక్రమ్ అలీ,ఉద్యమకారుడు, నజీరుద్దీన్, మాసూద్ అలీఖాన్, చారి, శేఖర్ గౌడ్, రిజ్వాన్ ఖాన్, మొహమ్మద్ నయీమ్, షైక్ మహేబూబ్, జుబైర్ ఖాన్, మొహమ్మద్ బిన్ అలీ, అజిజ్, ఖలీల్, బబ్లు, షౌకత్, విశాల్ తదితరులు ఉన్నారు.



## బస్టాండ్ ప్రాంగణంలో అదనపు గేట్ ఏర్పాటు చేయండి

**ఖానాపూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్ కాంపౌండ్ నిర్మిస్తున్న నేపథ్యంలో బస్టాండ్‌కు (ఇన్‌గేట్) వెనుక వైపు గేటు ఏర్పాటు చేయాలని స్థానికులు, వ్యాపారస్తులు కోరుతున్నారు. ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా అదనపు గేటు ఏర్పాటు చేయాలని, వాహనాలు, టు వీలర్స్ వంటివి బస్టాండ్ లోపలికి రాకుండా చర్యలు చేపట్టి కాంపౌండ్ నిర్మించాలని ఈ మేరకు స్థానికులు అందరూ కలిసి తసిల్దార్ సుజాత కు, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లకు వినతిపత్రం అందజేశారు. బస్టాండుకు ఇన్ గేట్ సౌకర్యం ఉన్నప్పటికీ అధికారులు అటు గేటు పూర్తిగా మూసివేయాలని కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. ఇలా మూసివేస్తే బస్టాండును ఆనుకొని ఉన్న కాలనీలకు, ఇతర గ్రామాలకు వెళ్లే వారికి బస్టాండు సౌకర్యవంతంగా ఉండదని చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని దాంతో పాటు ఇక్కడ చిరు వ్యాపారాలు కూడా దెబ్బ తినే అవకాశం ఉంటుందని పేర్కొంటూ స్థానికులు అధికారులకు విన్నవించారు. మహిళలు, వృద్ధులు, రోగులు, ఇతర అవసరాలకు బస్టాండ్ చుట్టూ తిరిగి రావాలంటే వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు యజమానులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, సుభాష్, కట్ట రాజన్న ,ఇస్తారు సుమన్, చిన్నం రవి, రాకేష్, శ్రీకాంత్, షికారి రవి ,సతీష్ రావు దేశ్పాండే, రాజు, పలువురు ఉన్నారు.



# తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవి.. మహిళలకు అవగాహన





కుభీర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు గాను తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంఎల్‌హెచ్‌పీ విద్యా శ్రీ సూచించారు. బుధవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సిర్పెల్లి పల్లె దవాఖానాలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా గిరిజన తండాల్లోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, గ్రామంలోని మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లి పాలల్లో గల పోషకాల గురించి వివరించారు. నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్ఠమని, తల్లి బిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంతో అవసరమని వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలో తల్లిపాలు శ్రేష్ఠమని, డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు. ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, తృణ ధాన్యాల విశిష్టతపై అవగాహన కల్పించారు. వివిధ రకాల తృణ ధాన్యాలు, ఆకుకూరలు, పండ్లను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. అనంతరం ఎన్డిడి ఒరియంటేషన్‌లో భాగంగా నట్టల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఏఎంఎంకే. మంగమణి, ఏడబ్ల్యూటీ శోభ, ఆశ కార్యకర్త కాంత, పిఎస్ హెచ్ఎం నాగమణి, మహిళలు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన
# కార్మికుల రాస్తారోకో

నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. నిర్మల్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గౌరవ వేతనం చెల్లించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో విలాస్ లక్ష్మి, రేష్మ పాల్గొన్నారు.

## జనహిత ఆధ్వర్యంలో అన్నదానం



బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
పట్టణంలోని కాంటా చౌరస్తా గ్రామీణ బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతల సహకారంతో జనహిత ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చడం ఆనందంగా ఉందని అధ్యక్షులు ఆడెపు సతీష్ ఆనందం వ్యక్తం చేశారు. అన్నదాన కార్యక్రమాలు విజయవంతానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షులు కందుల రాజన్న, కోశాధికారి గిరి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కనకయ్య, గురు స్వామి పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ జయంతి

తాండూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
తాండూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను అధికారులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనునిత్యం పరితపించి తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సిరంగిశంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్, నాయకులు కొండ గౌర్ల అంజి, సంతోష్, మాణిక్ రావు, విజయ్, శ్రీనివాస్, షేక్ అహ్మద్, పర్వత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ దినోత్సవ సభను
# విజయవంతం చేయాలి



తాండూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముండిగ రవీందర్, మండల అధ్యక్షుడు కుర్సింగ బాబురావు, ప్రధాన కార్యదర్శి సమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం తాండూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ కరపత్రాలను ఆవిష్కరించారు. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కిష్టంపేట బస్టాండ్ సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ప్రక్కన సభ జరుగుతుందని వివరించారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసీలు అభివృద్ధికి అమడదూరంలోనే ఉన్నారన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం మణికుమార్, శంకర్, పోషన్న, బాపు, మల్లేష్, మహేష్, తిరుపతి, పరపతి రావు, మాణిక్ రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శ్వాస..
# ఆచార్య జయశంకర్

మందమర్రి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ రాజలింగు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి రాజేశ్వరి, రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు బి శ్రీనివాస్, మహేష్, జూనియర్ అకౌంటెంట్లు వెంకటేష్, శ్రీకర్, జూనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, గోపికృష్ణ, శ్యాంబాబు, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, రఘురాం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# తహసీల్దార్ మృతికి సంతాపం

నెన్నెల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
నెన్నెల మండల తహసీల్దార్ జ్యోతి అకాల మృతి పట్ల మండల తహసీల్దార్ సతీష్ కుమార్ సంతాపం ప్రకటించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కార్యాలయం సిబ్బందితో కలిసి తహసీల్దార్ మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ మండలాల్లో తహసీల్దార్ గా విధులు నిర్వహించిన జ్యోతి జిల్లా ప్రజలకు సేవలందించి ప్రజల మన్ననలను చూరగొన్నారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పట్టణ బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని స్థానిక విఠల్ నగర్ చౌరస్తాలో గల జయశంకర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి డా. రాజ రమేష్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ తనదైన శైలి ముద్ర వేసుకున్నారని, మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు మార్గదర్శిగా, సలహాదారుడిగా ఉండటమే కాక ఉద్యమం కొరకు తన జీవితాన్ని సైతం అంకితం చేశారని కొనియాడారు. ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ లాంటి పదవులను ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు రజియా, రామిడి కుమార్, పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, జీలకర మహేష్, గడ్డం రాజు, జక్కుల బోయిన కుమార్, మూర్తి, అర్నె సతీష్, పైతార్ ఓదెలు, మీనయ్య, కొండ కుమార్, పిల్లి సతీష్, కలువల సతీష్, రామిడి లక్ష్మీ కాంత్, చంద్ర కిరణ్, గోనె రాజేందర్, మని, కురుమ దినేష్, రాజేందర్, శ్రీకాంత్, పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో జరిగే నేరాలపై దృష్టి సారించాలి

**ఇంటర్నల్ కో-ఆర్డినేషన్ విధానాన్ని అలవరుచుకోవాలి**
**హాఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో పోలీసు అధికారులకు సూచనలు చేసిన డీజీపి జితేందర్**
**సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా ఎస్పీలు**



ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)
జిల్లాల పరిధిలో జరిగే నేరాలపై పోలీసు అధికారులు సమీక్షించాలని, ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం, ఇంటర్నల్ కో-ఆర్డినేషన్ విధానాన్ని అలవారుచుకోవాలని డీజీపీ జితేందర్ పోలీసు అధికారలకు సూచించారు. ఏడీజీ సీఐడి చారుసిన్హా నేతృత్వంలో డీజీపీ కార్యాలయంలో హాఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో అధికారుల, సిబ్బంది పనితీరు, నేరాల రేటు విశ్లేషణ, శిక్ష విధించే రేట్లను పెంచడం వంటి విషయాల పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆర్థిక నేరాలు, వ్యవస్థీకృత నేరాలపై దృష్టి పెట్టడానికి, విజిబుల్ పోలీసింగ్‌ను మెరుగుపరచడానికి, ప్రజా భద్రతపై నిఘా ఉంచాలని అన్ని యూనిట్ అధికారులను డీజీపీ ఆదేశించారు. మహిళలు, పిల్లల భద్రత, షీ టీమ్‌లు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, భరోసా కేంద్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమీక్షలో నేరాల ధోరణులు, శాంతిభద్రతల పరిస్థితులు, ప్రధాన కేసుల దర్యాప్తులో పురోగతి, ఆస్తి నేరాలు, మహిళలు, పిల్లలపై జరిగిన నేరాలకు సంబంధించిన నివేదికలను ఏడీజీ సీఐడీ, డీజీపీకి అందజేశారు. ఈ సమావేశంలో సైబర్ సెక్యూరిటి బ్యూరో డీజీ శిఖా గోయల్ ఏడీజీ ఎల్అ మహేష్ భగవత్, ఏడీజీ పర్స్ అనిల్ కుమార్, ఐజీ పీ అండ్ ఎల్ఎం. రమేష్, మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రేంజ్ డీఐజీ తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్, మంచిర్యాల డీసీపీ భాస్కర్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన పోరాట స్ఫూర్తి ప్రదాత జయశంకర్

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో అలుపెరగని పోరాటానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ప్రాజెక్టు అధికారి పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ తెలంగాణ సాధన ఉద్యమంలో, ప్రజలను చైతన్యం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారని తెలిపారు. తెలంగాణ సాధనలో జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. మహనీయుల ఆశయ సాధనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ. పి. ఓ.(పి వి టి జి) మెస్రం మనోహర్, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి కుడిమేత మనోహర్, ఈఈ తానాజీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం

**వాంకిడి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

తల్లి పాలతోనే పుట్టిన బిడ్డకు ఆరోగ్యంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ లత అన్నారు. మండలంలోని బంబర గ్రామలో బుధవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ మొదటి ఆరు నెలలు తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమైదని అన్నారు. రొమ్ము లోపల యాంటీబాడీస్, విటమిన్లు, ప్రోటీన్లు ఉంటాయన్నారు. బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల శిశువులో మెదడు పెరుగుదలకు సహకరిస్తుందని, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుందని తెలిపారు కార్యక్రమంలో పోషన్అభియాన్ కోఆర్డినేటర్ తౌఫిక్, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, సరిత, ఏఎన్ఎం సునంద, ఆశా వర్కర్ లక్ష్మి పాల్గొన్నారు.

## సబ్ మార్కెట్ యార్డ్లను ఏర్పాటు చేయాలని వినతి



**బోథ్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గంలోని బజార్హత్నూర్, నేరడిగొండ మండల కేంద్రాలలో సబ్ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయాలని వాటి కొరకు స్థల సేకరణ చేపట్టాలని బోథ్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆదిలాబాద్ ఆర్డీవో స్రవంతిని కలిసి వినతిపత్రం అందించారు. సబ్ మార్కెట్ యార్డులతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. దూర భారంతో పాటు ప్రయాణ ఖర్చులు కూడా మిగులుతాయని రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సబ్ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఉద్యమాలకు ఊపిరి పోసిన ప్రజా గాయకుడు గద్దర్

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ ద్వితీయ వర్ధంతిని జిల్లా మాల సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ గద్దర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన ఉద్యోగాన్ని వదులుకొని తన విప్లవ గేయాలతో ప్రజలందరిలో ఉద్యమ భావాలను నింపరన్నారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరుతో గద్దర్ అవార్డులను ప్రధానం చేస్తుందన్నారు. కార్యక్రమంనందు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లన్న, అసోసియేషన్ అధ్యక్షుడు రాఘువేంద్ర, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్, సీనియర్ దేవన్న, స్వామి, నరేందర్, సింగర్ అశోక్ పాల్గొన్నారు.



# 8వ తేదీన సామూహిక వరలక్ష్మి వ్రతం



## సనాతన హిందూ ఉత్సవ సమితి వెల్లడి

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

శ్రావణ మాసంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం శ్రావణ శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించడం జరుగుతుందని సనాతన హిందూ ఉత్సవ సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రిమ్స్ మహా గణపతి దేవాలయ ప్రధాన అర్చకులు ఓం ప్రకాష్ శర్మతో కలిసి ఆయన మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో పౌర్ణిమకు ముందు వచ్చే శ్రావణ శుక్రవారం ఈనెల 8వ తేదీన స్థానిక శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనే వారికి పూజా సామగ్రి ఉచితముగా ఇవ్వబడునని ఇంటి నుండి కేవలం కలశ చెంబు, హారతి పళ్ళెం మాత్రమే తీసుకొని రాగలరని సూచించారు. ఈ సమావేశంలో సనాతన హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు బండారి వామన్, ఉపాధ్యక్షులు రేణుకుంట రవీందర్, సభ్యులు సంతోష్ అగర్వాల్, కందుల రవీందర్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కుభీర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద బుధువారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ గొనె కళ్యాణ్ విజయ్ కుమార్ లతో పాటు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒక్కరికి ఒక్కర. స్వీట్ పంచి తినిపించుకున్నారు. అక్కడి నుంచి ప్రభుత్వ అస్పత్రికి వెళ్లి ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు పంచిపెట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మండల నాయకులు మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలో పది సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా పని చేసి పేద ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకొని వారి మన్ననలు పొందిన ఘనత విఠల్ రెడ్డి ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆ భగవంతుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ గొనె కళ్యాణ్ మాజీ జడ్పీటీసీ శంకర్ చావన్ విజయ్ కుమార్ సూది రాజన్న నాగలింగం నర్సారెడ్డి రఫీక్ సేట్ దేవేందర్ సంతోష్ జావీద్ ఖాన్ ఉన్నారు.



# ఉద్యోగ క్యాలెండర్‌కు. వర్ధంతితో వినూత్న నిరసన

**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఉద్యోగాల విషయమై బుధవారం నిరుద్యోగ యువకులు వినూత్నమైన నిరసనను తెలిపారు. పట్టణంలోని అశోక్ నగర్ లో తెలంగాణ ఉద్యమ క్యాలెండర్ 2024-25 జననం 02-8-2024, మరణం 02-8-2024 ప్రథమ వర్ధంతి నిర్వహించారు. తెలంగాణ ఉద్యోగ క్యాలెండర్ 2024-25 జననం 02-8-2024, మరణం 02-8-2024, మరణం 02-8-2024 ప్రథమ వర్ధంతి రాసి ఉన్న చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయలు కొట్టి వర్ధంతిని నిర్వహించారు. ఈ చిత్రం వాట్సాప్ గ్రూపులో వైరల్‌గా మారింది.






## పీడిత ప్రజల గొంతుక గద్దర్

**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ప్రజా యుద్ధనౌక గద్దర్ పీడిత ప్రజల పోరాటగొంతుకగా నిలిచారని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించి మాట్లాడారు. తెలుగు ప్రజా సాంస్కృతిక ఉద్యమంలో గద్దర్‌ది అద్వితీయ పాత్ర అని పేర్కొన్నారు. ప్రజాసమస్యలను పాటగా మలిచి పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన ప్రజాగాయకుడు గద్దర్ అని పేర్కొన్నారు. సామ్రాజ్య వాద దోపిడీ, మతోన్మాదం, అంటరానితనం, ప్రజా వ్యతిరేక విధానాలపై వేలాది పాటలు రాసి ప్రజలను చైతన్యం చేశారని కొనియాడారు. ఆయన ఎంచుకున్న సిద్ధాంతం కోసం జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు నీరటి రాజన్న, ఐఎఫ్‌టీయు నాయకులు చాంద్‌పాషా, టీఎన్‌టీయుసీ నాయకులు మణిరాంసింగ్, నాయకులు శంకర్ పాల్గొన్నారు.

## బీఈడీ ప్రవేశ దరఖాస్తు స్వీకరణకు గడువు పొడిగింపు

### ఐటీడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఐటిడిఎ కళాశాలలో బి.ఈడి. 2025- 27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు తేదీ ఈనెల 8వ తేదీ వరకు ఉండగా 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, ప్రవేశ కౌన్సిలింగ్ తేదీ 14 నుండి 21వ తేదీకి మార్చడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన కృషి ఎనలేనిది

**జన్నారం, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు తెలంగాణ స్ఫూర్తి ప్రదాత కొత్తపల్లి ఆచార్య జయశంకర్ అని మాజీ ఎంపీపీ మత్స్య శంకరయ్య, టిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సిటిమల భరత్ కుమార్ అన్నారు. ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, జన్నారంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిటీమల భరత్ కుమార్ వేరువేరుగా జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ గోపీచంద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్ ఉపాధ్యక్షులు వాసాల భాస్కర్ పాల్గొన్నారు.





## బిజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రామచందర్ రావుకు స్వాగతం

**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు కమలం శ్రేణులు ఘన స్వాగతం చెప్పారు. బుధవారం కన్నాల ప్రధాన జాతీయ రహదారి వద్ద రామచందర్ రావుకు స్వాగతం పలికారు. జిల్లా పర్యటనలో భాగంగా బెల్లంపల్లి మీదుగా వెళ్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాకప్పి స్వాగతం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర నాయకులు ఏమాజీ, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జయశంకర్ సార్‌కు నివాళులు



**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
మలి విడత తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి అధికారులు సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం జయశంకర్ సార్ చేసిన త్యాగాలను కొనియాడారు. డిటి హమీద్, ఆర్ఐ రమేష్ బాబు,మురళీధర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జైపూర్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో హరీష్ రాజ్

**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు, కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, 108 అంబులెన్సుల పనితీరు, మెడికల్ పరికరాల అందుబాటును పరిశీలించారు. అంబులెన్సుల్లో మానిటర్, బీపీ యంత్రం, ఆక్సిజన్ సిస్టం, ఫస్ట్ ఎయిడ్ కిట్, అత్యవసర మందులు వంటి పరికరాలు సక్రమంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. కాల్ వచ్చిన వెంటనే 30 సెకన్లలో అంబులెన్స్ ప్రారంభమవ్వాలని తెలిపారు. ఇటీవల పీహెచ్‌సీ పరిధిలో పని చేస్తున్న అంబులెన్స్ సిబ్బందిపై ఫిర్యాదులు వస్తున్నాయని వారు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జైపూర్ పీహెచ్‌సీలో వైద్యుల సమయ పాలన, సాధారణ ప్రసవాల ప్రోత్సాహంపై ప్రత్యేక దృష్టి సారించాలాన్నారు. గ్రామాల్లో లింగ నిర్ధారణ నిషేధమని, ఆడపిల్ల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని ఆదే శించారు. కోఆర్డినేటర్ సంపత్, సిబ్బంది లక్ష్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ చేపట్టాలి

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్



**కాగజ్‌నగర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం అవినీతి, అక్రమాలకు పాల్పడిందని, పూర్తిస్థాయి అవినీతిని వెలికి తీయాలంటే సీబీఐ విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం కాగజ్‌నగర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగంగా కాళేశ్వరం డ్రామా నడుస్తుందని, వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణే శరణ్య మన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును కాళేశ్వరంకు తరలించి తూర్పు ఆదిలాబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేశారని, కొత్త డిపిఆర్ తయారు చేయించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ జీవో నెం. 49 విషయంలో కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మొదట ప్రతిపాదనను సిద్ధం చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.49ని విడుదల చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం తాత్కాలిక నిలుపుదల చేశారని తెలిపారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు, మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు పారదర్శకంగా పరిశీలించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**



మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దృవపత్రాలను పారదర్శకంగా పరిశీలించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంకుశాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్ల పోస్టులను ఒప్పంద పద్ధతిలో భర్తీ ప్రక్రియలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్ రెడ్డిలతో కలిసి ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు వైద్య విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని, ఈ క్రమంలో పోస్టుల భర్తీ కొరకు అభ్యర్థుల దృవపత్రాలను పారదర్శకంగా పరిశీలించి, నిష్ణాతులైన వారిని ఎంపిక చేయాలన్నారు.

## పోక్సో కేసులో మూడేళ్ల కారాగార శిక్ష

**చెన్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం శివలింగాపూర్ గ్రామానికి చెందిన కాటేల కృష్ణస్వామి అనే వ్యక్తికి పోక్సో కేసులో మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 1500 రూపాయల జరిమానా తోబాటు బాలిక కుటుంబానికి లక్ష రూపాయలు నష్టపరిహారం అందజేయాలని జిల్లా అదనపు జడ్జి తీర్పునిచ్చినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2019 సంవత్సరంలో శివలింగాపూర్ గ్రామానికి చెందిన నేరస్తుడు స్వామి అదే గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని పాఠశాల నుండి ఇంటికి వెళ్తున్న సందర్భంలో ఆమెను బెదిరించి బలవంతంగా తన ద్విచక్ర వాహనంపై తీసుకొని వెళ్ళినాడని బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పుడు విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద రావు కేసు నమోదు చేసి కోర్టులో చార్జి షీట్ ఫైల్ చేశారు. అనంతరం పి పి రాంబాబు ఆధ్వర్యంలో సాక్షులను కోర్టులో హాజరు పరచగా కేసు పూర్వపరాలను పరిశీలించిన అనంతరం మంచిర్యాల జిల్లా అదనపు జడ్జ్ శ్రీనివాస్ నాయక్ నేరస్తుడికి శిక్ష విధించినట్లు తెలిపారు.

## అసభ్యకర పోస్టు చేసినతత వ్యక్తి అరెస్ట్




**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నారుల అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసిన కేసులో వ్యక్తి అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్నారుల అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ అయిన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కేసులో నస్పూర్ మండలానికి చెందిన కర్రు సందీప్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఎన్సీఎంఈ) సంస్థ గుర్తించి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ విభాగానికి సమాచారం అందించిందనీ, సైబర్ సెక్యూరిటీ వింగ్ అందించిన సమాచారంపై స్పందించి సైబర్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. అనంతరం విచారణలో సరైన ఆధారాలు సేకరించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నా మన్నారు.

**సోషల్ మీడియాలోఅసభ్యకర పోస్టులు చేస్తే చర్యలు..**
సోషల్ మీడియా, ఇంటర్నెట్ లలో చిన్నారుల అసభ్యకరమైన విషయాలపై వెతకడం, వాటిని షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం, ప్రచారం చేయడం లాంటివి అత్యంత తీవ్ర నేరాలనీ మంచిర్యాల రూరల్ సిఐ ఆకుల అశోక్ తెలిపారు. ఇటువంటి చర్యలు చేసిన ప్రతి ఒక్కరిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ కఠినంగా స్పందించి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అసభ్యకరమైన విషయాలకును దూరంగా ఉంచాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నస్పూర్ యూ. ఉపేందర్ రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తాతియా గార్డెన్ లో బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలియజేశారు. సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు గారు మాట్లాడుతూ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు సాధన కోసం మరియు జీవో నెం.49 రద్దు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ప్రాణాలకు తెగించి కొట్లాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయ, కోట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, వీరభద్ర చారి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ధర్నా

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం సొంత ఇళ్ళు లేని పేదల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికీ అందివ్వాలని మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బుధవారం ధర్నా నిర్వహించారు. మండలంలోని తాడిహ దప్పూర్, భీంపూర్, గంగాపూర్ గ్రామాల ప్రజలు చేపట్టిన ధర్నాకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రాథోడ్ భిక్షపతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ కమిటీ సభ్యుల బంధువులనే ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కా ర్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, దేవిదాస్, తెలంగ్ రావ్, రాహుల్, ధర్మ రక్షక్, శ్రీధర్, సంతోష్, సావన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.





# బ్లాక్ డ్రెస్‌లో మతిపోగొట్టేలా 'కూలీ' బ్యూటీ..

తలైవా రజినీకాంత్ - లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న "కూలీ" మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో శృతిహాసన్ కీలక పాత్రలో కనిపించనుంది. తాను భాగమైన ఈ మూవీలో తన పాత్ర బలమైనదని, రజినీతో కలిసి నటించడం గొప్ప అనుభవమని శ్రుతి తెలియజేసింది. "కూలీ" చిత్రంలో తన పాత్ర చాలా ప్రత్యేకమైందని, యాక్షన్ నేపథ్యంలో సాగే క్యారెక్టర్ అని శృతిహాసన్ తెలిపారు. కూలీ లాంటి ఒక పెద్ద స్టార్ కాస్టుతో కలిసి నటించడం తనకు చాలా థ్రిల్‌ను ఇచ్చిందని, ప్రతీ షాట్ తనకు కొత్త అనుభవాన్ని నేర్పించిందని తెలిపారు. డైరెక్టర్ లోకేశ్ కథ చెప్పే విధానం, ఎమోషన్-యాక్షన్ మిక్స్ చేస్తూ సినిమాని తెరకెక్కించే విధానాన్ని శృతిహాసన్ కొనియాడింది. కథనంపై ఆయన పట్టు, డీటెయిల్స్ పట్ల శ్రద్ధ ఆశ్చర్యంగా ఉందని తెలిపింది. తలైవాతో పని చేయడం జీవితంలో ఒక గుర్తుండిపోయే మైలురాయిగా పేర్కొంది. రజినీగారు సెట్‌పై చూపించే ఎనర్జీ అందరినీ ప్రభావితం చేస్తుందని తెలిపింది. "కూలీ" కథ గోల్డ్ స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా అని. ఈ కథ ఖచ్చితంగా అందరిని ఆకట్టుకుంటుందని వెల్లడించింది. కాగా కూలీ సినిమా అగస్ట్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది.




# నీ అమ్మని అక్కని.. బాబోయ్ ఇవేం లిరిక్స్ రా బాబు

రవితేజ, శ్రీలీల జంటగా నటిస్తున్న తాజా సినిమా 'మాస్ జాతర'. ఇది రవితేజ 75వ చిత్రం. 'సామజవరగమన' వంటి హిట్ సినిమాకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా కథ తెలంగాణ ప్రాంతం నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. రవితేజ ఇందులో 'లక్ష్మణ్ భేరి' అనే పాత్రలో కనిపించనున్నారు.సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27వ తేదీన రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా మేకర్స్ మూవీ ప్రమోషన్ లో భాగంగా తాజాగా మాస్ సాంగ్ రిలీజ్ చేశారు. ఓలే.. ఓలే అనే పాటను విడుదల చేయగా.. ఈ పాట లిరిక్స్ మరి దారుణంగా ఉన్నాయని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. నీ అమ్మని అక్కని అంటూ రచయిత భాస్కర్ యాదంవ్ రెచ్చిపోయి మరి రాశారని కామెంట్స్ పెడుతున్నారు. ఆ పదాలు వినడానికి ఎబ్బెట్టుగా ఉన్నాయని అంటున్నారు. మాస్ ఫ్యాన్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి లిరిక్స్ రాశారని కొంతమంది అభిమానులు చెబుతున్నారు. రోహిణి సోర్రత్‌తో కలిసి భీమ్స్ సిసిరోలియో ఈ జానపద గీతాన్ని ఆలపించారు. ఈ పాటపై రవితేజ తన ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "నాకు ఫోక్ బీట్స్‌కు డ్యాన్స్ చేయడం ఎప్పుడూ ఇష్టమే. నేను ఎంజాయ్ చేసినట్లే మీరూ ఈ పాటకు వైబ్ అవుతారని ఆశిస్తున్నా" అని ట్వీట్ చేశారు. చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా, "రవితేజ, శ్రీలీల తెరపై అదరగొట్టారు. ఈ పాట ఫుల్ వైబ్‌తో ఉంది" అని పోస్ట్ చేసింది. ఈ పాటలో రవితేజ, శ్రీలీల పోటీపడి మరి డాన్స్ చేశారు. కాగా 'ధమాకా' సినిమా తర్వాత రవితేజ, శ్రీలీల కలిసి నటిస్తున్న రెండో చిత్రం ఇది. వీరిద్దరి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో భారీ మాస్, యాక్షన్, కామెడీ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉంటాయని సమాచారం. 'మాస్ జాతర' పేరుకు తగ్గట్టుగా థియేటర్లలో రవితేజ అభిమానుల కోసం ఒక పండుగలా ఉంటుందని చిత్ర యూనిట్ పేర్కొంది. మాస్ జాతర తర్వాత, రవితేజ.. కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఒక సినిమా చేయనున్నారు. ఈ ప్రాజెక్టును సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. దీనికి అనార్కలి అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాను సంక్రాంతి 2026కి విడుదల అయ్యే అవకాశం ఉంది.

ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా 2014లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన రాశి ఖన్నా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా బ్రేక్ తీసుకుని రాలేక పోయాయి. అంతే కాకుండా అవి ఏవీ హీరోయిన్ పాత్రలు కాకపోవడంతో రాశి ఖన్నా టాలీవుడ్‌లో ఊహలు గుసగులాడే సినిమా తర్వాత బిజీగా మారింది. బ్యాక్ టు బ్యాక్ రవితేజతో బెంగాల్ టైగర్, సాయి ధరమ్ తేజ్‌తో సుప్రీమ్, ఎన్టీఆర్ జై లవకుశ, వరుణ్ తేజ్ తో తొలి ప్రేమ ఇలా చాలా సినిమాల్లో నటించింది. ఎన్టీఆర్‌తో మినహా మరే స్టార్ హీరోతో రాశి ఖన్నా సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోలేదు. టైర్ 2 హీరోలకు జోడీగా ఎక్కువగా ఈమె నటించిన విషయం తెల్సిందే. అయినా దాదాపు దశాబ్ద కాలం పాటు ఇండస్ట్రీలో బిజీ బిజీగా సినిమాలు చేస్తూనే వచ్చింది. హీరోయిన్‌గా రాశి ఖన్నా పరిచయం అయిన కొత్తలో బొద్దుగా కనిపించేది. కానీ సినిమాల్లో హీరోయిన్‌గా రాణించాలంటే ఖచ్చితంగా సన్నగా నాజూకుగా కనిపించాలని ఫిక్స్ అయింది. అందులో భాగంగానే రాశి ఖన్నా కెరీర్ ప్రారంభించిన కొత్తలోనే బరువు తగ్గింది. బరువు తగ్గిన తర్వాత మరింత అందంగా రాశి ఖన్నా కనిపించింది. రాశి ఖన్నా చేసిన సినిమాలు చాలానే ఉన్నాయి. అయితే అందులో విజయాలు తక్కువగా ఉండటంతో మెల్ల మెల్లగా టాలీవుడ్ నుంచి దూరం అవుతూ వచ్చింది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ నుంచి ఈమెకు ఆఫర్లు చాలా తక్కువగా వస్తున్నాయి. అయితే లక్కీగా బాలీవుడ్, కోలీవుడ్ నుంచి ఈమెకు వరుస ఆఫర్లు వస్తున్నాయి. అక్కడ మంచి విజయాలను సొంతం చేసుకోవడం ద్వారా రాశి ఖన్నా కెరీర్ మరింత స్పీడ్ అందుకున్నట్లు అయింది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు, వీడియోలను రాశి ఖన్నా షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. రాశి అందమైన ఫోటోలు షేర్ చేసిన ప్రతిసారి వైరల్ కావడం జరుగుతుంది. మరోసారి అందాల రాశి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్న ఏ హీరోయిన్ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవ్వడం కామన్ విషయం. అలాంటిది రాశి ఖన్నా ఫోటోలు షేర్ చేస్తే వైరల్ కాకుండా ఉంటుందా.. అందాల రాశి ఖన్నా ఆకట్టుకునే అందంతో మరోసారి సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ రాశి ఖన్నా సొంతం అంటూ ఈ ఫోటోలకు చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ డ్రెస్ లో రాశి ఖన్నా మెరిసి పోతుందని, పేరుకు తగ్గట్లుగా ఈమె అందాల రాశి అనడంలో ఏమాత్రం డౌట్ లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా అక్కడే సెయింట్ మార్క్స్ సీనియర్ సెకండరీ పబ్లిక్ స్కూల్ లో చదివింది. తర్వాత ఢిల్లీలోని లేడీ శ్రీ రామ్ కాలేజీలో ఆంగ్లంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ లో ఆనర్స్ తో పట్టభద్రురాలు అయ్యింది. రాశి ఖన్నా చిన్న వయసులో గాయని కావాలని ఆశ పడింది. ఆ తర్వాత చదువుపై ఆసక్తి కనబర్చి ఐఏఎస్ కావాలని భావించిందట. అయితే అనుకోకుండా మోడలింగ్ వైపు అడుగులు వేయడం, మోడలింగ్ లో వచ్చిన గుర్తింపు కారణంగా సినిమాల్లో అవకాశాలు రావడంతో చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టలేక పోయింది. అక్కడ నుంచి వెనక్కి తిరిగి చూసుకోకుండా పదేళ్ల పాటు ఇండస్ట్రీలో కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం తెలుగులో సిద్దుకు జోడీగా తెలుసు కదా సినిమాలో నటిస్తుంది. ఆ సినిమాతో పాటు పవన్ కళ్యాణ్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్‌లో ముఖ్య పాత్రలో కనిపించబోతుంది.



## ఎస్‌బీఐ సేవలు అభినందనీయం

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని బంగారి గూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆయన, ఎస్బీఐ నిర్మాణ్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బూట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎం రామ చంద్ర రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, బాలకృష్ణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఆచార్య జయశంకర్

## ఆశయాలను కొనసాగించాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అచార్య కొత్త పల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సహాయ కర్తగా విశేష సేవలందించారని తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని దారపోసిన మహనీయుడన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ శ్యాంనాయక్ తన కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సైతం జయశంకర్ జయంతిని జరుపుకున్నారు. విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీపీవో భిక్షపతిగౌడ్, బీసీ సంక్షేమాధికారి సజీవన్, డీటీవో రాంచందర్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం, ఎంపీడీవో తహసీల్, తదితర కార్యాలయాల్లో ప్రొపెసర్ జయశంకర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ కవిత, డీటీ రాంలాల్, ఈజీఎస్ ఏపీవో శ్రావణ్, శాఖ గ్రంథాలయ ఇంచార్జీ అశోక్, మాజీ సర్పంచు బండె తుకారాం, బీఆర్ఎస్ నాయకులు రాకేష్, అశుతోష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. సిర్పూర్ (టి) మండలం కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ మహ్మద్ రహీముద్దీన్, ఎంపీడీవో సత్యనారాయణ, గ్రామ పంచాయతీ ఈవో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం వాంకిడి మండలం కిరిడీ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం నాణ్యత, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరా లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పాఠశాలలలో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, కట్టెల పొయ్యి కాకుండా గ్యాస్ పొయ్యిపై ఆహారాన్ని తయారు చేయాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగత విద్యార్థులతో విద్యాభ్యాసనపై మాట్లాడి వారి పఠన సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా ప్రతి రోజు పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని, లేదంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం లక్ష్యాలను చేరుకోవాలి



**బజార్‌హత్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుదవారం మండలంలోని గిర్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కనకాయి వాటర్ ఫాల్ రాడ్డులోని కెనాల్ పై వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ వాతావరణ స మతుల్యాన్ని కాపాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువును అందించేందుకు ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షిం చాలని తెలిపారు. గిర్నూర్ గ్రామస్తులు కెనాల్ పక్కనే ఉన్నా రోడ్డు బుదదమయంగా ఉండడంతో కనకాయి జలపాతానికి మరోవైపు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో శ్రీనివాస్, ఎంపీఓ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత అందుబాటులో ఉంటా

### క్యాంప్ ఆఫీసు ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గ ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని బుధవారం మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పూజాలు నిర్వహించారు. ఈ మేర కు ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని తాంసి, తలమడుగు, భీంపూర్ మండలాలు బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు రావడం ఇబ్బందిగా ఉన్నందన్నారు. దీంతో ప్రజల సౌకర్యార్థం ఆదిలాబాద్‌లోని డీఆర్డీఏ గెస్ట్ హౌస్ ను క్యాంప్ కార్యాలయంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండటానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతి

**బెల్లంపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఏరియా జీఎం కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీఎం దేవేందర్ మాట్లాడుతూ జయశంకర్ ప్రొఫెసర్‌గా పని చేసి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని, తెలంగాణ రాష్ట్రం సాధించుకోవాలని కోరుకున్న వ్యక్తులలో ప్రధముడని, తెలంగాణ రాష్ట్ర సాధనలో దిశా నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయ శంకర్ అని అన్నారు.



### సరస్వతీ కాలువ ద్వారా

## నీటిని విడుదల చేయాలి

### చీఫ్ ఇంజినీర్‌కు విన్నవించిన నిర్మల్ జల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

శ్రీరామ్‌సాగర్ జలాశయం నుండి సరస్వతి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ హైదరాబాద్‌లో చీఫ్ ఇంజనీర్ (ఈఎన్సీ జనరల్) అంజద్ హుస్సేన్‌కు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం వినతి పత్రం అందజేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ రూరల్, సోన్, లక్ష్మణచందా, మామడ మండలాలకు వరప్రదాయని అయిన సరస్వతి కాలువ ద్వారా ఖరీఫ్ సీజన్‌లో నీటిని విడుదల చేసినట్లయితే రైతులు పంటలు సాగు చేసుకుంటారని పేర్కొన్నారు. నీటిని విడుదలతో చెరువులు నిండి సాగుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. స్పందించిన చీఫ్ ఇంజనీర్ గురువారం నుండి వారబందీ ద్వారా ప్రతిరోజు 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతుల పక్షాన అధికారులకు ధన్యవా దాలు తెలిపారు. నియోజకవర్గ రైతన్నలు సాగు నీటిని సద్వి నియోగం చేసుకొని వ్యవసాయ అధికారులు సూచించిన పంటలు సాగు చేయాలని కోరారు.

## డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

**బెజ్జూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఆర్టీసీ ఆసిఫాబాద్ డిపో పరిధిలో నడిచే బస్సులకు సంబంధించి ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు "డయల్ యువర్ డీఎం" కార్యక్రమాన్ని ఆగస్టు 08, శుక్రవారం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుంది. 9493282510 నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

## పోడు రైతుల పాదయాత్ర

**చింతలమానేపల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

చింతలమానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన పోడు రైతులు తమ దశాబ్దాల సాగు భూములకు అధికారిక హక్కుల కోసం బుధవారం హైదరాబాద్ బేగంపేట్ ప్రజాభవన్ వరకు పాదయాత్ర ప్రారంభించారు. ప్రభుత్వానికి పలుమార్లు వినతులు చేసినా స్పందన రాకపోవడంతో తమ పోరాటాన్ని రాజధానికి తీసుకువెళ్తున్నట్లు రైతులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం వారు గట్టిగా నినదిస్తున్నారు.

## 11న పిల్లలందరికీ నులిపురుగుల

# నిర్మూలన మాత్రలు వేయాలి



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 11వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా జిల్లాలోని 1సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని న స్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సం?ల వయస్సు గల పిల్లలు 1 లక్షా 58 వేల 480 మంది ఉన్నారని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించాలని, జిల్లాలోని 650 మంది ఆశా కార్యకర్తలు, 914 మంది అంగన్వాడీ కార్యకర్తల ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11వ తేదీన 1-19 సంవత్సరాల వయస్సు పిల్లలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, భోజనం చేసిన తరవాతనే ఆల్బెండజోల్ మాత్రలు చప్పరించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితులలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి / జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. 1-2 సం॥ల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ సగం మాత్రను చూర్ణం చేసి అందించాలని, 2-3 సం॥ల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను పూర్తిగా చూర్ణం చేసి అందించాలని, 3 సం?ల కంటే ఎక్కువ వయస్సు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు సరిగా నమిలి, చప్పరించి, శుద్ధమైన త్రాగునీటితో మింగించాలని, ఎట్టి పరిస్థితులలో ఆల్బెండజోల్ మాత్రను ఇంటికి ఇవ్వరాదని తెలిపారు. నులి పురుగులు పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని, ఇవి మానవ పేగులలో జీవించగల పరాన్నజీవులని, పాదరక్షలు లేకుండా ఆడటం, బహిరంగ మల విసర్జన, మురికి చేతుల ద్వారా వ్యాపిస్తాయని, ఈ కారణంగా పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, బలహీనత, బరువు తగ్గడం జరుగుతుందని తెలిపారు. పిల్లలలో నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బెండజోల్ మాత్రను వాడటం వలన మెరుగైన పోషకాహార స్థితి, శక్తి పెంపొందుతుందని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజం, పాఠశాలలో మెరుగైన హాజరు, అభ్యాసన పెరుగుతుందని తెలిపారు. "ఆరోగ్యకరమైన పిల్లలు - ఆరోగ్యకరమైన దేశం" నినాదంతో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. 11వ తేదీన మాత్రలు తీసుకోని పిల్లలకు 18వ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీల ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తమ పరిధిలో టాం-టాం చేయాలని తెలిపారు. జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా॥హరీష్ రాజ్ ఆధ్వర్యంలో ఉప వైద్యాధికారి డా॥అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లుతో కలిసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

# భారీ వాహనాలను అనుమతించాలి



**జన్నారం, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఏ ప్రాంతంలోనైతే రవాణా సౌకర్యాలు ఉండవో ఆ ప్రాంతం అభివృద్ధి సక్రమంగా జరగదని, అటవీ శాఖ తీసుకున్న భారీ వాహనాల రాకపోకల నిషేధాన్ని ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కళిందరా?న్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గత 22 రోజులుగా నిరావాదిక దీక్ష చేస్తున్న వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జన్నారం మండల కేంద్రంలో ప్రజా ఉద్యమ రూపంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర అటవీ శాఖ జారీ చేసిన చట్టం ప్రకారం జన్నారం కడెం దండేపల్లి మండలాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే చందంగా ఉంది భారీ వాహనాల రాకపోకలను నిలిపివేయడం ద్వారా వివిధ మండలాల్లోని గ్రామాల ప్రజలకు పెను భారంగా ఉందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. నిర్మాణరంగం కుంటు పడడం ద్వారా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస పనులు దొరకక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ మండలాలు వ్యవసాయ మండలాలు కావడం వల్ల కూడా విత్తనాలు ఎరువులు మందుల రేట్లు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు రాష్ట్ర అటవీ శాఖ జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే రద్దు చేయాలని కోరుతూ తక్షణమే ఈ ఆంక్షలను ఎత్తివేయాలి ఏ ప్రభుత్వాలైనా గాని ప్రజలకు ఉపయోగపడే చట్టాలు తేవాలి కానీ ప్రజా వ్యతిరేక చట్టాల ద్వారా ప్రజా జీవితాలను భగ్నం చేయకూడదని హితవు పలికారు.ఇలాంటి అంశాల ద్వారా పాలక ప్రభుత్వాలపై ప్రజలకు అసహనము పెళ్ళుబికి ప్రజా తిరుగుబాటు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ పాలక ప్రభుత్వాలు అటవీ ఆంక్షలు సడలించి మూడు ప్రభావిత మండలాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జనరంజకమైన ప్రజా ఉపయోగకర నిర్ణయాలను తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీగా డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి తిరుపతి జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న జన్నారం మండల కన్వీనర్ మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## 49 జీవో గెజిట్ రాకుండా

# కేంద్రంపై ఒత్తిడి తేవాలి

### మాజీ ఎంపీ సోయం బాబురావు

**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

49 జీవోను రాష్ట్ర ప్రభుత్వం నీలుపుదల చేసిన గెజిట్ రాకుండా కేంద్రం పై ఒత్తిడి తెవాలని మాజీ ఎంపీ. రాథోడ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సో యం బాబు రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు 49 జీవో అమలైతే టైగర్ కన్జర్వేషన్ రిజర్వు పరిధిలోని 339 గ్రామ ప్రజల పరిస్థితి దయనీయం మ వుతున్నారు. జిల్లాలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజనులు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో టైగర్ కారిడార్ ఏర్పాటు చేయకుండా కేంద్రంపై ఒత్తిడి తెవాలన్నారు. రాథోడ్ సేవ సమితి ఆధ్వర్యంలో పార్లమెంటు సమావేశాల సమయంలో జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలి పారు. ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

# నిర్మల్ బస్టాండ్‌లో రాఖి కౌంటర్

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

దూర ప్రాంతాలకు సోదరులకు రాఖీ కట్టడానికి వెళ్ల లేని సోదరీమణుల కొరకు నిర్మల్ బస్టాండ్‌లో ఆర్టీసీ ప్రత్యేక రాఖీ కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన రాఖీలు పంపే కౌంటర్లకు ప్రయాణికుల వద్ద నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కార్గో ద్వారా రాఖీలు పంపడానికి ఈ సౌకర్యం కలిపిస్తున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు. ఈ కౌంటర్ దగ్గరకు వచ్చి బుక్ చేసినచో మీ రాఖీలు వేగంగా భద్రంగా చెర వేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కిషోర్, స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి, కంట్రోలర్లు పి.ఆర్.గోపాల్, గజపతి తదితరులు ఉన్నారు.

# అరుదైన సీతాకోక చిలుక

### కవ్వాల్ టైగర్ రిజర్వులో మంకీ పజిల్ బట్టర్‌ఫ్లై గుర్తింపు

**చెన్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని చెన్నూర్ అర్బన్ పార్కులో బటర్ ఫ్లై పరిశోధకుడు డాక్టర్ రమ్జాన్ విరాని, జిల్లా అటవీ అధికారి శివ్ ఆషిష్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో శాస్త్రవేత్త డాక్టర్ రమ్జాన్ విరాని అరుదైన మంకీ పజిల్ బటర్ ఫ్లైని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలిసారి మంకీ పజిల్ బటర్ ఫ్లై సంచరిస్తూ కనబడిందని, ఈ జాతి బటర్ ఫ్లైలకు హిండ్ వింగ్స్‌పై 'మంకీ ఫేస్' ఆకారాన్ని పోలిన గుర్తింపులతో ప్రత్యేకత ఉంటుందని వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ జాతి



పశ్చిమ కనుమలు, తూర్పు గాట్స్, ఒడిశా వంటి ప్రాంతాల్లో మాత్రమే కనిపించేదని, ఇప్పుడు తెలంగాణలో కనిపించడం ఈ జీవజాతి వ్యాప్తిని సూచించే ప్రాధాన్యమైన పరిణామంగా భావిస్తున్నామని తెలిపారు.

# తల్లిపాలలో పోషకాలు

**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

తల్లిపాలలో పోషకాలు అధికంగా ఉంటాయని పంచాయతీ కార్యదర్శి హరీష్ అన్నారు. మండలంలోని గుండి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చే ముర్రుపాలను పిల్లలకు పట్టించాలన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి సక్రమంగా టీకాలు వేయిస్తూ వారి ఆరోగ్యానికి భద్రత కల్పించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలింతలకు, గర్భిణులకు పౌష్ఠికాహారం అందజేశారు. కార్యక్రమంలో కవిత, అంగన్ వాడీ టీచర్లు పద్మ, పెంటుబాయి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : కలెక్టర్ రాజర్షి షా

**బోథ్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సొనాల మండలం కోట (కె)గ్రామంలో ఏర్పాటు చేసిన హరహర మహాదేవ్ పౌల్ట్రీ యూనిట్ షెడ్ను కలెక్టర్ బుధవారం ప్రారంభిం చారు. శకుంతలాబాయిని ఇతర గ్రామాల మహిళ లు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో డీఆర్డీవో రాథోడ్ రవీందర్, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో రాజేశ్వర్ పాల్గొన్నారు.

# బాలింత మృతి.. బాధితుల ఆందోళన





**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

నస్పూర్ పీహెచ్‌సీ సిబ్బంది నిర్లక్ష్యంతో తన భార్య సోని(25) మరణించిందంటూ భర్త దూలం వెంకటేష్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ రావు పేర్కొన్నారు. ఆయన వివరాల ప్రకారం.. సోని రెండో ప్రసవం కోసం పురిటినొప్పులతో ఈ నెల 4న నస్పూర్ పీహెచ్సీలో చేరారు. సాధారణ ప్రసవం చేయడంతో మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని చెప్పారు. మరుసటిరోజు బీపీ పెరగడంతో పాటు రక్తస్రావం అవుతుందని మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్‌లో ఎంసీహెచ్‌కు తరలించారు. బుధవారం చనిపోయిందని చెప్పారని, ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమని భర్త ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఇదిలాఇ ఉండగా నగరానికి చెందిన గర్భిణి.. నస్పూర్ పీహెచ్‌సీలో ప్రసవం కావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తొమ్మిది నెలలపాటు ఇక్కడి ఎంసీహెచ్‌సీలో చికిత్స తీసుకోగా ప్రసవానికి అక్కడికి వెళ్లడం ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు ఆరోగ్యశాఖ చేస్తున్న ఒత్తిడి కారణమని, ఆశాకార్యకర్తలకు ఇస్తున్న లక్ష్యానికి బాలింత బలైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి నెల ఒక్కో ఆశా ఇద్దరు చొప్పున గర్భిణుల వివరాలు సేకరించి కేంద్రాల్లో నమోదు చేయించాలని, సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలంటూ బలవంతం చేయడంతో ఈ పరిస్థితి వస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో తమ పరిధిలో లేని ప్రాంతం నుంచి పీహెచ్‌సీలకు తరలించడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## పాము కాటుకు యువతి మృతి

**దహెగాం, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

పాముకాటుకు యువతి మృతి చెందిన సంఘటన మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లోహాలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మడే రమాదేవి మృతదేహం గ్రామానికి చెందిన వాడే రమాదేవి (22) బుధ వారం వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చింది. వేడి నీళ్లు పెట్టుకోవడానికి ఇంటివద్ద ఉన్న పొయ్యిల కట్టెలను తీస్తుండగా చేతికి పాము కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. అంబులెన్సు బెజ్జూర్ నుంచి రావడానికి ఆలస్యం అవుతుందని ద్విచక్ర వాహనంపై కుంచవెల్లి మీదుగా పీపీరావు కాలనీ వరకు వచ్చారు. దహెగాం అంబులెన్స్‌లో పీపీరావు కాలనీ వరకు వెళ్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసు కెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## అదుపుతప్పి లారీ బోల్తా



**తాంసి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బండలానాగాపూర్, పొచ్చర గ్రామాల మధ్య బుధవారం లారీ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పొచ్చెర గ్రామం నుంచి తాంసి మండలంలోని కప్పర్ల వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయాయి. బుధవారం ఇదే రోడ్డుపై వచ్చిన లారీ అదుపుతప్పి బోల్తా పడింది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రియుడి మోసం వల్లే యువతి ఆత్మహత్య

**ఉట్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలం గంగన్నపేటకు చెందిన మౌనిక (24)ను ప్రియుడు మోసం చేయడం వల్లే ఆత్మహత్య చేసుకుందని వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. గత రెండేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకుని ఆదిలాబాద్‌లోని భుక్తాపూర్‌లో అద్దె ఇంట్లో ఉంటోందని తెలిపారు. రెండేళ్లుగా ఆదిలాబాద్‌లోని సూపర్ మార్కెట్‌లో చేస్తుండగా.. అదే మార్కెట్ లో పని చేసే బంగారు గూడకు చెందిన గణేష్ ప్రేమ వ్యవహారం సాగు తోందని పేర్కొన్నారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడంతో మనస్తాపం చెందిన మంగళవారం ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## పిడుగుపాటుతో ఒకరి మృతి

**కౌటాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

పిడుగుపాటుతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండ లంలోని పార్డీ గ్రామానికి చెందిన కుడ్మెత శంకర్ (60) బుధవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వస్తుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. మార్గమధ్యలో పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కోనేరు కోనప్ప బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా
## కూలీలకు గాయాలు



**ముథోల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

అదుపుతప్పి ఆటో బోల్తా పడిన ఘటనలో మహారాష్ట్రకు చెందిన పదిమంది కూలీలకు గాయాలయ్యాయి. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల మేరకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన దత్తనగర్ తండాకు చెందిన కూలీలు వరినాట్లు వేసేందుకు బుధవారం ఆటోలో కుంటాలకు బయలుదేరారు. దౌనెల్లి తండా వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమ లుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటో డ్రైవర్ ఇందల్తో పాటు కూలీలు జీవంతారావు, రాథోడ్ కవితరాం, శాంతాబాయి, శేషారావు, లక్ష్మి, లత, పూర్ణిమ, సక్కుబాయికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం నిజామాబాద్ తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

## రాజకీయ ఒత్తిళ్లే తహసీల్దార్‌ను
## బలిగొన్నాయా..?

**కొంత మంది నాయకులు పెట్టిన ఇబ్బందిని మరో నేతతో పంచుకున్న తహసీల్దార్**

**వాట్సప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్న తహసీల్దార్ చాటింగ్‌లు**

**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండల తహసీల్దార్ జ్యోతిప్రియదర్శి మృతిపై అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రధానంగా ఆమె గుండెపోటుతో మరణించడానికి భూ దళారులు, రాజకీ య ఒత్తిళ్లే కారణమని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. భూ పైరవీలే జీవనాధారంగా పెట్టుకున్న కొంత మంది రాజకీయ నాయకులు ఇల్లీగల్ పనులు విషయమై ఆమెపై ఒత్తిళ్లకు పాల్పడటంతో ఎవరికి చెప్పుకోలేక, వారికి ఎదురు చెప్పలేక నిత్యం తహసీల్దార్ జ్యోతి మానసిక క్షోభకు గురయినట్లు సమీప సిబ్బంది ద్వారా తెలిసింది. తాను పడుతున్న ఇబ్బందిని మరో నేతతో వాట్సాప్‌లో తహసీల్దార్ జ్యోతి ప్రియదర్శిని పంచుకున్నట్లు వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతొంది.





## ఆదిలాబాద్‌లో సైబర్ మోసం

**రూ.3.82 లక్షలు కోల్పోయిన బాధితుడు**

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

సైబర్ మోసగాళ్లు రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఇప్పటికే ఎంతో మంది సైబర్ వలలో పడి ఆర్థికంగా నష్టపోయారు. మోసపోయేవారు ఉంటే.. మోసం చేసేవారికి కొ దువ లేనట్టుగా ఇంకా చాలామంది సైబర్ నేరగాళ్ల చేతిలో మోసానికి గురవుతున్నారు. పోలీసు శాఖ ఆ ధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఆదిలాబాద్ పట్టణంలోని మోచిగల్లికి చెందిన సాఫ్ట్ వేర్ సాయినాథ్ సెల్‌ఫోన్‌కు గత నెల 12న ఓ లింక్ వచ్చింది. దాన్ని ఓపెన్ చేయగా పెట్టుబడి పెడితే రెండింతలు అవుతాయని చెప్పారు. దీంతో మొదట రూ.లక్ష పెట్టుబడి పెట్టాడు. వీటిని డ్రా చేసుకోవడానికి మరో రూ.లక్ష 17వేలు మళ్లీ వారికి పంపిం చాడు. దీంతో లింక్ యాప్లో రూ.9.20 లక్షలు చూపెట్టింది. ఈ డబ్బులు అకౌంట్‌లో మాత్రం జమ కాలేదు. దీంతో బాధితుడు మళ్లీ లింక్ ఓపెన్ చేయ చేసుకోవాలంటే ఇందులో రూ.24 లక్షలు జమ చేయాలని సూచించారు. అనుమానం వచ్చిన బాధితుడు తాను మోసపోయినట్లు గ్రహించి వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ సునీల్ కుమార్ కేసు నమోదు చేశారు.

## గంజాయి పెంచుతున్న వ్యక్తిపై కేసు నమోదు

**ఇంద్రవెల్లి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలంలోని మెండపల్లి గ్రామానికి చెందిన కొట్నాక్ శంకర్ (మహారాజ్)పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. స్థానిక ఎస్సె తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో కొట్నాక్ శంకర్ ఇంట్లోనే ఏడు ఫీట్ల గంజాయి చెట్టును పెంచుతున్నాడని పక్కా సమాచారం మేరకు బుధవారం మెండపల్లి గ్రామంలో తనిఖీ చేయగా కోట్నాక్ శంకర్ ఇంటి ఆవరణలో పెంచుతున్న ఏడు ఫీట్ల గంజాయి చెట్టును స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి ఆయనపై కేసు నమోదు చేసి రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇంట్లో వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలను పెంచడం చట్ట వ్యతిరేకమని మా దృష్టికి వస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మలుపు తిరుగుతున్న సైబర్ నేరగాళ్ల కేసు

**జన్నారం, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

సైబర్ క్రైం, రామగుండం పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్న సైబర్ నేరగాళ్ల కేసు మలుపులు తిరుగుతోంది. దేశవ్యాప్తంగా వారిపై కేసులు నమోదు కావడం సంచలనం సృష్టించింది. జన్నారం ఎస్సై అనూష కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచారు. అనంతరం బెయిల్‌పై విడుదలైన వారిని హైదరాబాద్‌లోని రాచకొండ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. గతంలోనే హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి సదరు నిందితులు ఫోన్ చేసి రూ.10.20 లక్షలకు టోకరా వేసినట్లు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు కేసు నమోదు చేయగా జన్నారంలో పట్టుబడిన సైబర్ నేరగాళ్ల నుంచి ట్రేస్ చేసిన ఒక సెల్‌నంబర్ నుంచే బాధితునికి ఫోన్ కాల్ వెళ్లినట్లుగా తేలగా పోలీసులు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిసింది.

**వివిధ రాష్ట్రాల్లోనూ కేసులు..**

జన్నారం మండలాన్ని కేంద్రంగా చేసుకున్న నిందితులు సుమారు వెయ్యి వివిధ నెట్వర్క్ సిమ్ములు వాడారు. కంబోడియా నుంచి ఆపరేటింగ్ చేస్తూ పెద్ద సైబర్ నెట్వర్క్ నడిపారు. వీరిని డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ సహాయంతో రామగుండం కమిషనరేట్ పోలీసులు, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సైబర్ క్రైం అధికారులు, జన్నారం ఎస్సై అనూష

**దేశవ్యాప్తంగా నమోదైన కేసులు**

సహకారంతో జూలై 30న పట్టుకున్నారు. కంబోడియాలో ఉంటున్న జాక్ అనే వ్యక్తి సూచనలతో పని చేస్తున్న మాన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన కాంద్రపు కామేశ్, జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బావు బాపయ్య, మధుకర్, జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన గొట్ల రాజేశ్ అనే నలుగురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వీరిపై దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సైబర్ క్రైం కేసులు నమోదైనట్లు సైబర్ క్రైంలో పని చేస్తున్న ఓ ఉన్నతాధికారి తెలిపారు. తమిళనాడులో 18 కేసులు, తెలంగాణలో 11 కేసులతోపాటు ఆంధ్రప్రదేశ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, కేరళ, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ వీరిపై కేసులు నమోదైనట్లు సదరు అధికారి ద్వారా తెలిసింది. అయితే ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తిని సైబర్ నేరగాళ్లు రూ.24 లక్షలకు మోసం చేయగా, అక్కడి సైబర్ క్రైం పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ప్రస్తుతం చంచలగూడ సెంట్రల్ జైలులో ఉన్న నిందితులపై ఢిల్లీలోనూ కేసు నమోదైనట్లు సమాచారం. చిన్న గ్రామంలో సైబర్ నేరాలు ప్రారంభించిన నిందితులు దేశవ్యాప్తంగా నేరాలకు పాల్పడగా వారిపై వివిధ రాష్ట్రాల్లో కేసులు నమోదు కావడం సంచలనం సృష్టించింది. త్వరలో మరిన్ని సంచలన నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉందని, మరి కొందరినీ అరెస్ట్ చేసే అవకాశముందని సదరు అధికారి తెలిపారు.



## ఆచార్య జయశంకర్ జయంతి

**బెజ్జూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతిని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తసిల్దార్ రామ్మోహన్ రావు, డిప్యూటీ తాసిల్దార్ భీమ్లా నాయక్, ఎంపీడీవో కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఖజానా కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు



**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖజానా శాఖ అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. డిటిఓ సరోజ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో తన రచనలు ప్రసంగాల ద్వారా ఎంతో మందిని ఉద్యమం వైపు ముందుండి నడిపించారని అన్నారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన అన్యాయాలు తెలంగాణ సమాజం ముందు ఉంచి, ప్రజలను జాగృతం చేశారని అన్నారు. కార్యక్రమంలో గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి దాత్రిక రమేష్, అధికారులు శ్యాంసుందర్, రవిచందర్, సుజన్, ఫహీం, విజయ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సార్ ఆలోచనలు స్ఫూర్తిదాయకం

### మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

ఈ మేరకు జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషి ఫలితమే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని కొనియాడారు. ఎల్లప్పుడూ ప్రొ.జయశంకర్ సార్ ఆశయ సిద్ధాంతంలో పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని పేర్కొన్నారు. ఆయన త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ఆగష్టు 6న జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తోంది" అని అన్నారు. ఆయన జీవితం మరియు వారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీలపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు

### ఢిల్లీలో నిర్వహిస్తున్న ధర్నా వెనుక పెద్దకుట్ర - బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ కాం గ్రెస్ పార్టీ ఢిల్లీలో నిర్వహిస్తున్న ధర్నా వెనుక పెద్దకుట్ర ఉందని బీసీల పేరుతో మరోసారి కాంగ్రెస్ పార్టీ మోసానికి పాల్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఆరోపించారు బుధవారం పార్టీ కార్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమస్యలు మాట్లాడారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ల పేరుతో మైనార్టీలకు 10 శాతం పెంచేందుకు కాంగ్రెస్ పార్టీ పిసి రిజర్వేషన్ ముందుకు తీసుకు వచ్చిందని తెలిపారు. బీసీలపై ప్రేమ ఉంటే ఆ పార్టీ ప్రధానమంత్రి సీఎం అభ్యర్థులను బీసీలు ఉన్నవారికి ఇవ్వాలని ప్రకటిస్తారని సూటిగా ప్రశ్నించారు. బీసీలకు బిజెపి వ్యతిరేకం కాదని, ప్రధాని బీసీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు పిలుపుని చ్చారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా లో నిర్వహించిన పాదయాత్ర వల్ల జనానికి ఒరిగింది ఏమీ లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం పాదయాత్ర నిర్వహించినట్టుగా ఉందని రితీష్ రాథోడ్ ఆరోపించారు. కేంద్రం ఇచ్చే నిధులతో అభివృద్ధి చేసుకున్న కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వంపై నిందలు వేస్తే ప్రజలు క్షమించరని రాబోయే ఎన్నికల్లో ఆపాటికి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐఎన్ఆర్ భూమయ్య రావుల రామనాథ్ నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.



# జయశంకర్ చూపిన బాటలో నడుచుకోవాలి



**ఆదిలాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చూపిన బాట అందరికీ ఆచరణీయమని ఆయన చూపిన బాటలో నడుచుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని పేర్కొన్నారు. ఆయన త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ఆగష్టు 6న జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తోంది" అని అన్నారు. ఆయన జీవితం మరియు వారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చిత్తశుద్ధితో అర్హులైన పేదవర్గాల వారికీ అందేలా చూడాలని అన్నారు.



## పిడుగుపాటుతో ఎద్దు మృతి

**వాంకిడి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలంలోని బాంబర గ్రామంలో బుధవారం రైతు లోబడే బాబురావు పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురైంది. ఈ దుర్ఘటనలో బాబురావుకు చెందిన ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆర్థికంగా నష్టపోయింది. తమ జీవనాధారం కోల్పోయిన బాబురావుకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

# క్లిక్‌మనిపిస్తే.. కిటుకు చెబుతుంది



**సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది.. వ్యవసాయంలోనూ ప్రస్తుతం అనేక ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. సెల్‌ఫోన్ వచ్చాక ప్రతీది అరచేతిలోనే తెలిసిపో తోంది. పంటల రక్షణకు సస్యరక్షణ చర్యలు ఎలా చేపట్టాలో సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందుకు అనుగుణంగా స్మార్ట్ ఫోన్‌లో పంటల రక్షణ చర్యలపై ఎన్‌పీఎస్ఎస్ అనే ఆప్ విడుదల చేసింది.**

**తెగుళ్లను తెలుసుకుంటుంది.. పరిష్కారాలు చూపుతుంది..**
**చిత్రాలు పంపితే చీడపీడల గుర్తింపు**
**కేంద్ర ప్రభుత్వ ఎన్‌పీఎస్ఎస్ మొబైల్‌యాప్‌తో లాభాలు**

**ముథోల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

పంటలను ఆశించే చీడపీడల నివారణకు సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఓయాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయశాఖ పరిధిలోని డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజ్ కార్యాలయం, ఐసీఏఆర్ శాస్త్రవేత్తల సహకారంతో నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం(ఎన్‌పీఎస్ఎస్) పేరిట జాతీయ చీడపీడల నిఘావ్యవస్థ అనే మొబైల్‌యాప్‌ను సిద్ధం చేసింది. రైతుల దరికి చేర్చే బాధ్యతను కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రానికి అప్పగించారు. జిల్లాలో కొంతమంది రైతులను ఎంపిక చేసి వారికి మొబైల్‌యాప్‌పై అవగాహన కల్పిస్తున్నారు.

**చిత్రాలు పంపితే చీడపీడల గుర్తింపు..**

ఈ యాప్‌లో ప్రధానంగా మూడు విభాగాలు ఉన్నాయి. చీడపీడల గుర్తింపు విభాగం(పెస్ట్ ఐడెంటిఫికేషన్ మాడ్యుల్), చీడపీడల నిఘావిభాగం(పెస్ట్ సర్వైలెన్స్ మాడ్యుల్), సలహాల విభాగం (అడ్వైజరీ మాడ్యుల్) చీడీపీడల గుర్తింపు విభాగంలో 61పంటలకు సోకే చీడపీడలు, తెగుళ్లను గుర్తించవచ్చు. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే పురుగు లేదా తెగులును గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది. చీడపీడల నిఘా విభాగంలో ప్రస్తుతానికి వరి, పత్తి, సోయా, మిర్చి, మొక్కజొన్న, వంగ, దానిమ్మ, ఆపిల్, అరటి, ద్రాక్ష, మామిడి, కంది, చెరకు, టమాట, మినుము, గోధుమ పంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమాచారాన్ని సమోదు చేయవచ్చు. రాబోయే కాలంలో మిగిలిన పంటలను కూడా చేర్చే అవకాశామున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ విభాగంలో క్వాంటిటేటివ్, క్వాలిటేటివ్ అనే రెండు భాగాలున్నాయి. క్వాంటిటేటివ్ భాగంలో ఎంపికచేసిన రైతులకు యాప్ ఐడీ, పాస్‌వర్డ్‌ను అధికారులు అందజేస్తారు. వారు మాత్రమే ఈ భాగాన్ని ఉపయోగించవచ్చు. ఇక క్వాలిటేటివ్ భాగంలో ఐడీ, పాస్‌వర్డ్ అవసరం లేకుండానే ఉపయోగించే అవకాశం ఉంటుంది. ఇక మూడోది సలహాల విభాగంలో రైతుల ఎన్‌పీఎస్ వెబ్‌పోర్టల్ నుంచి నిపుణుల సలహాలను చూడవచ్చు.

**ప్రయోజనాలు ఇలా..**

ఈ యాప్‌వల్ల సకాలంలో చీడపీడలను గుర్తించి నివారణకు సత్వర సమాచారాన్ని పొందవచ్చు. రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుంది.

- పురుగుల వ్యాప్తిని త్వరగా కనిపెట్టి నిరోధించ వచ్చు.
- ఒక ప్రాంతంలోని ముఖ్య పంటల్లో ఉన్న చీడపీడల చారిత్రక సమాచారం నమోదు ద్వారా రాబోయే రోజుల్లో పంటల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుంది.
- చీడపీడలు, తెగుళ్ల సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా విధానకర్తలు వ్యవసాయరంగానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి ఆస్కారం ఉంటుంది.
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

చీడపీడల నివారణకు, సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చించి. అనేకపంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమా చారం ఈ యాప్‌లో ఉంటుంది. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది. రైతులు పండించే పంటల దిగుబడులు పెంచేందుకు అనుకూలమైన ఈ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.









# చేనేతకు చేయూత



- స్వరాష్ట్రంలో మారిన నేతన్నల బతుకులు
- చేనేత కార్మికులకు అండగా కాంగ్రెస్ సర్కారు
- నాడు దుర్భర పరిస్థితి ■ నేడు వెలుగులు..
- సామాజిక భద్రత కోసం నేతన్నకు చేయూత
- నేతన్న బీమా, రుణమాఫీ పథకం..
- మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో 1949లోనే చేనేత సహకార సంఘం ఏర్పాటు
- నేడు జాతీయ చేనేత దినోత్సవం

**ఆదిలాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

*అమ్మ చీరనే కట్టే పాప జ్ఞాపకం..' ఎంత అందమైన భావనో కదా! కానీ, అమ్మకు చీర కట్టుకునే అలవాటు లేకపోతే? ఆ కూతురికి ఇంత అందమైన జ్ఞాపకం దొరుకుతుందా? ఆ కూతురు కూతురికి చీర సంగతి తెలుస్తుందా! ఆ కూతురి కూతురు తరం వచ్చేసరికి చీర ఉంటుందా! వాటినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న నేతన్నల మాటేమిటి? కట్టుబొట్టులపై ఆధారపడిన మన భారతీయ సంస్కృతి పరిస్థితి ఏమిటి?ఈ దుస్థితి దాపురించొద్దనే 'శారీ రివైవల్' ఉద్యమం పుట్టుకొచ్చింది. చీరల గొప్పదనాన్ని చాటి చెబుతూ, చేనేత కళకు పెద్దపీట వేస్తూ, సరికొత్త చీరలకు పురుడు పోస్తున్నారు ఫ్యాషన్ డిజైనర్లు, ఆంత్రప్రెన్యూర్లు. కుచ్చిళ్ల నుంచి కొంగు చివరి వరకు వినూత్నంగా ఆవిష్కరించేలా నేతన్నలను ప్రోత్సహిస్తున్నారు. ఎన్నో కళల కల నేతను నేటి వన్నెల రాసికి సరి జోతగా మారుస్తున్నారు చేనేత కళాకారులు. ఆ తరం అపురూప శైలులను ఒడిసి పట్టి చీరలపై కళాత్మంగా చిత్రించి ఈ తరానికి కానుకగా సమర్పిస్తున్నారు.*

చీరంటే వార్డ్‌రోబ్‌లో ఓ మూలన పడేసే వస్తువు కింద జమైంది. పండుగలు, పబ్బాలకు అందాన్నిచ్చే చీరలు మిగతా సమయాల్లో అడ్డుతగులుతున్నాయనే భావన ఈ తరం ఆడపడుచుది. కానీ, అలవాటైతే చీరకట్టును మించిన సౌకర్యం లేదనిపిస్తుంది. మేని సౌందర్యాన్ని మేటిగా చూపించే ఏకైక వస్త్ర శ్రేణి చీర. అందాన్ని సగౌరవంగా రెట్టింపు చేసే దివ్య వస్త్రం ఇది. ఒక చీరను తీర్చిదిద్దడం వెనుక ఎందరో కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. రంగులు అద్దడం, కుట్లు అల్లికలతో ఎంబ్రాయిడరీ వర్క్, సంస్కృతి ఉట్టిపడే పెయింటింగ్స్ వంటి వాటితో చీరనే క్యాన్వాస్‌గా మలుచుకొని తమ కళనంతా కుమ్మరించేస్తారు. కానీ, చీరలకు ఆదరణ తగ్గిపోవడంతో మగ్గాల సడుగులిరిగినంత పని అవుతున్నది. ఆదరించే వారు లేక నేతన్నల కౌశలం మృగ్యమవుతున్నది. ఇదిలాగే కొనసాగితే శతాబ్దాల చరిత్ర ఉన్న సంప్రదాయ చీరలను మ్యూజియంలో చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఈ ప్రమాదాన్ని గ్రహించిన కొందరు డిజైనర్లు, ఆంత్రప్రెన్యూర్లు 'శారీ రివైవల్' ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. కొత్త చీరకు పురాతన హంగులు అద్దుతూ ఆ పాతదనంలోని గొప్పదనాన్ని చాటిచెబుతున్నారు. పల్లెల్లోని నేతన్నలకు పని కల్పిస్తూనే చేనేతకు జీవం పోస్తున్నారు.

### శారీ.. రోజుకోసారి...

చీరంటే ప్రత్యేక సందర్భాల్లోనే కట్టుకునే రోజులు వచ్చాయి. కానీ, దైనందిన జీవితంలో చీర భాగం కావాలని అంటారు 'సిక్స్ యార్డ్స్ ప్లస్' స్టార్టప్‌తో 'శారీ రివైవల్' కోసం పాటుపడుతున్న హైదరాబాదీ మృణాళిని శాస్త్రి. రెగ్యులర్ వేర్‌లో చీరకు చోటు కల్పించినప్పుడే చేనేత కార్మికులకు చేతినిండా పని దొరుకుతుందని చెబుతారు ఆమె. ఉరుకుల పరుగుల జీవితాల్లో చీరతో అయితే కష్టం అనుకుంటారేమో! కానీ, ఏ పనిలోనూ చీరకట్టు అడ్డుకాదు. గతంలో మందిరాబేడి, అదాశర్మ చీరలోనే వర్కవుట్లు చేసి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. అలాగని ఇరవైనాలుగు గంటలు చీరలోనే ఉండాలని కాదు. కానీ, చీరను ఆదరిస్తే దాని వెనుక కొన్ని వందల కుటుంబాలు బాగుపడతాయన్న స్పృహ కలగాలని అంటారు మృణాళిని శాస్త్రి. ఈ తరం తరుణులను ఆకర్షించే విధంగా కొత్తకొత్త డిజైన్లలో చీరలను నేస్తున్నారు నేతన్నలు. పలువురు ఆంత్రప్రెన్యూర్లు, ఫ్యాషన్ డిజైనర్ల సహకారంతో సంప్రదాయ చీరలకు కొత్త సొబగులు అద్దుతున్నారు. మామూలు సాధారణ చీరలపై ఎంబ్రాయిడరీ, వర్క్ శారీస్, నకాషీ చిత్తరువులను పరిచి కొంగొత్తగా పరిచయం చేస్తున్నారు. ప్రయత్నాలన్నీ చీరలకు పూర్వవైభవం తెచ్చేందుకే!

'గతకాలం మేలు వచ్చు కాలము కంటెన్' అంటారు. ఈ నానుడిని సూత్రంగా ఎంచుకొని 'శారీ రివైవల్'కు కృషి చేస్తున్నారు చేనేత కార్మికులు. బనారస్, కంజీవరం, ధర్మవరం లాంటి పట్టుచీరలను పెండ్లిళ్లు, పండుగల సందర్భాల్లో కొంటారు. ఎంత ఇష్టమైన పట్టుచీరైనా రెగ్యులర్‌గా ధరించరు. రోజువారీ వస్త్రధారణలో సాధారణ నేత చీరలకే ప్రాధాన్యం ఇస్తారు అతివలు. వాటికి ఉండే డిమాండ్ ఎప్పుడూ అలాగే ఉంటుంది. ఎటొచ్చీ రెగ్యులర్ వస్త్రధారణలో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. చీరలకన్నా ఇతర వస్త్ర శ్రేణికి ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. అందుకే రెగ్యులర్ వేర్ శారీలకు కొత్తహంగులు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు డిజైనర్లు. ఉదాహరణకు నారాయణపేట చీరలు రోజూ ధరించడానికి బాగుంటాయి. వీటి ధర కూడా తక్కువే. ఎవరైనా కొనగలరు. ఈ చీరలకు ఆదరణ కల్పించడానికి కొత్త డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు నేతన్నలు. ఇదే తరహాలో మంగళగిరి, గొల్లభామ, ఇక్కత్, ఉడుపి, కలంకారీ, కోటా, పొందూర్ వంటి చేనేత చీరల తీరుతెన్నులు కూడా మారాల్సిన అవసరం ఉందంటున్నారు ఫ్యాషన్ డిజైనర్లు. అయితే, ఆధునిక పోకడలపై నేతన్నలకు అవగాహన ఉన్నప్పుడు మాత్రమే ఈ తరహా మార్పులు చేయగలరు.

### ఆ రాజసం ఎక్కడ?

డిమాండ్ ఉన్నప్పుడే ఏ కళైనా రాణిస్తుంది. చీరలకూ ఇదే సూత్రం వర్తిస్తుంది. ఇప్పటికిప్పుడు చీరలకు వచ్చిన ముప్పేం లేకపోయినా, ఈ నిర్లిప్త ధోరణి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఇక్కట్లు తప్పకపోవచ్చు. ఇలాంటి కారణాల వల్లే మన దేశానికి సొంతమైన ఎన్నో కళలు కనిపించకుండా పోయాయి. చేనేత రంగంలోనూ ఒకప్పుడు రాజ్యమేలిన కొన్ని రకాల చీరలు ఇప్పుడు దాదాపు కనుమరుగయ్యాయి. గద్వాల చీరలు ఆ కోవకే చెందుతాయి. గద్వాల చీరలంటే సాదాసీదాగా ఉంటూనే రాజసాన్ని ప్రదర్శించేవి. చీరంతా కాటన్‌తో నేసి, పట్టుతో బార్డర్ అటాచ్ చేసేవారు. ఇప్పుడు అలాంటి చీరలు నేయడం బాగా తగ్గిపోయింది. కాటన్ శారీకి సిల్క్ బార్డర్‌ని ఇంటర్‌లాక్ చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని. ఈ నేర్పు కొద్దిమంది కళాకారులకు మాత్రమే ఉంటుంది. చీర చివరన ఉన్న కాటన్ దారాలకు, సిల్క్ పోగులను పొయ్యిలోని బూడిదతో ఓ పద్ధతిలో ఇంటర్‌లాక్ చేసేవారు. అప్పట్లో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. భార్యాభర్తలు చీరను నేస్తే, ఇంట్లో ఉండే పెద్దమనుషులు చీర, బార్డర్ ఇంటర్‌లాక్ చేసేవారు. నేతన్నలకు ఊతమిచ్చి ప్రోత్సహిస్తే గద్వాల చీర పూర్వవైభవాన్ని సంతరించుకుంటుంది అనడంలో సందేహం లేదు.

### ఇక్కత్ మరింత చక్కగా..

'శారీ రివైవల్'కు అవకాశం ఉన్న మరో రకం ఇక్కత్. తెలంగాణలోని చేనేత కార్మికుల పనితనానికి ఉదాహరణ ఇక్కత్ చీరలు. పవర్‌లూమ్స్‌పైనా ఇక్కత్ శారీలు నేస్తుంటారు. వార్ప్ (నిలువు) రకం మాత్రమే పవర్‌లూమ్స్‌పై తయారవుతాయి. కానీ, వెఫ్ట్ (అడ్డం) ఇక్కత్ హ్యాండ్‌లూమ్ మీదే చేయాల్సి ఉంటుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇక్కత్ చీరలు ధరిస్తే ఒకప్పుడు గొప్పగా చూసేవారు. ఈ కాలం మహిళలు వాటిని ధరించడానికి పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. ఇక్కత్ శారీల్లో పోచంపల్లి డిజైన్లు ట్రేడ్ మార్కు. రివైవల్ పేరుతో డిజైన్ల మార్పు మేలు చేయదు. అందుకే, కలర్ కాంబినేషన్ల మీద దృష్టి సారిస్తున్నారు డిజైనర్లు. మూస రంగులు కాకుండా డిఫరెంట్ కలర్ కాంబినేషన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇదే పద్ధతిని నారాయణపేట చీరల్లోనూ పాటిస్తున్నారు. ఒకప్పుడు అందరినీ అలరించిన గళ్లు, రుద్రాక్షల డిజైన్లు వేయించి నారాయణపేట చీరలను తీర్చిదిద్దుతున్నారు.

### మార్పుతోనే మనుగడ...

'నెసెసిటీ ఈజ్ మదర్ ఆఫ్ ఇన్వెన్షన్' అంటారు. మనుగడ కష్టసాధ్యమైనప్పుడే ఎలా బతకాలన్న ఆలోచన వస్తుంది. అందులో నుంచే సృజనాత్మకత వెలుగు చూస్తుంది. ఇప్పుడు చేనేత రంగం అలాంటి దశకు చేరుకుంది. పవర్ హ్యాండ్లూమ్స్ రాజ్యమేలుతున్న వేళ తమ పూర్వీకుల నుంచి వంశపారంపర్యంగా వచ్చిన చేనేత కళకు మరింత పదును పెడుతున్నారు. కలర్ కాంబినేషన్లు మొదలు డిజైన్ల వరకు కొత్తపంథాను అనుసరిస్తున్నారు. అదే సమయంలో తాతల నాటి డిజైన్లకు కొత్తరూపునిస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. ప్రభుత్వ సహకారం, పలు స్వచ్ఛంద సంస్థలు, ఆంత్రప్రెన్యూర్ల తోడ్పాటుతో చేనేత రంగం పూర్వవైభవం దిశగా కొనసాగుతున్నది. చీరలను మనస్ఫూర్తిగా హత్తుకున్నప్పుడే నేతన్నల కష్టాలు తీరుతాయి.

### చీర గొప్పదనం చెప్పాలి..

"నేత చీర దర్పాన్ని ప్రదర్శిస్తుంది, సహజంగా కనిపిస్తుంది. ఆఫీసుకు వెళ్లేటప్పుడు ధరించొచ్చు. ఇంట్లో పనులు చేసుకునేటప్పుడు కట్టుకోవచ్చు. ఏ సందర్భానికైనా చేనేత చీర సెట్ అవుతుంది. కానీ, ఈ మధ్య చాలామంది చేనేత చీరకు దూరమవుతున్నారు. ఈ తరం అమ్మాయిలు చీరల గొప్పతనాన్ని తెలుసుకోవాలి. చేనేత చీరలను కట్టుకోవడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే నేత కళాకారులకు ఉపాధి లభిస్తుంది. తర్వాతి తరం కూడా వృత్తిని కొనసాగిస్తుంది.

---

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల జిల్లాలో చేనేత కార్మికులు నేటికి తమ రెక్కల కష్టాన్ని నమ్ముకుని కుల వృత్తిని కొనసాగిస్తున్నారు. కూలీ ధరలు గిట్టుబాటు కాకున్నా.. మరోపని చేయలేని పరిస్థితి లేక కుల వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. అయితే చెన్నూరు సహకార సంఘం వారికి చేయూత ఇవ్వడంతో నెలనెలా కూలీ డబ్బులు అందుతున్నాయి. దీనికి తోడు గతంలో తీసుకున్న రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తుండటం వారికి ఊరటనిచ్చింది. ప్రభుత్వ నిర్ణయాలతో వస్త్రాలు నేస్తున్న కార్మికులకు చేతినిండా పనితో పాటు కుటుంబానికి భరోసా లభిస్తోంది. చేనేతకు చేయూత, నేతన్నకు బీమా పథకాలు ఆర్థిక తోడ్పాటుతో పాటు భద్రత ఇస్తున్నాయి. చెన్నూరు సహకార సంఘం నేతన్నలకు అండగా నిలుస్తోంది. సంఘంలో మగ్గాలను ఏర్పాటు చేసి అడిగిన కార్మికులకు పనులు కల్పించి అండగా నిలుస్తోంది. మీటరు పాలిస్టర్ వస్త్రం నేస్తే రూ.42, లుంగీకి రూ.162, టవల్‌కు రూ.60 నుంచి 70 చొప్పున అందిస్తున్నారు. సంఘానికి ఉన్న పక్కా భవనాలు, దుకాణ సముదాయాల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుండటంతో కార్మికులకు ఆలస్యం చేయకుండా నెలనెలా వేతనాలను చెల్లిస్తున్నారు. చేనేత వృత్తిలో కొనసాగుతున్న కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 'చేనేతకు చేయూత పథకం' ద్వారా కార్మికులకు నెలనెలా ఆర్డీ రూపంలో ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోంది. కార్మికుడు ప్రతినెలా ఖాతాలో రూ.400 జమ చేస్తే ప్రభుత్వం మరో రూ.800 వారి ఖాతాల్లో జమ చేస్తోంది. ఇలా మూడేళ్లపాటు ఈ పథకం కొనసాగించిన తర్వాత కార్మికులు డబ్బులను తీసుకోవచ్చు. నేతన్నకు బీమా పథకం రక్షణగా నిలుస్తోంది. చెన్నూరులోని పద్మశాలి సామాజికవర్గానికి చెందిన పెద్దలు 1949లో స్థానికంగా చేనేత సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సంఘంలో చెన్నూరు, కత్తెరశాల, ఎర్రగుంటపల్లి, కొల్లూరు (కోటపల్లి మండలం) ప్రాంతాల నేతన్న వస్త్రాలను నేస్తున్నారు. 68 మంది పనిచేస్తుండగా 37 మందికి జియోట్యాగింగ్ ఇచ్చారు. ఇందులో 27 మందికి చెందిన రూ.6.20 లక్షల రుణాలు మాఫీ కానున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కోసిన సహకార సంఘంలో 35 మంది సభ్యులు ఉన్నారు. 12 మంది కార్మికులు గతంలో తీసుకున్న రూ.6 లక్షల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. దీంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి







- ప్రాణహిత డీపీఆర్ ఇస్తే నిధులివ్వడానికి కేంద్రం సద్ధం
- కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృ చెందుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి బుధవారం అయన రావడంతో బీజేపీ శ్రేణులు అయనకు ఘనస్వాగతం పలికాయి. పట్టణంలో బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్, కుమరంభీం విగ్రహలకు పూలమాల వేసి ఘన నివాళుల ర్పించారు. అనంతరం ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావే శంలో రాంచందర్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ పాలకు 60 ఏళ్లలో చేయని అభివృ ద్ధిని పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసిందన్నారు. పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపారన్నారు. 11ఏళ్ల మోదీ పాల నలో తెలంగాణకు 12 జాతీయ రహదారులు మంజూరయ్యాయని చెప్పారు. దీంతో ప్రజలకు ఎంతో సౌకర్యం కలిగిందన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు రూ. 12 లక్షల కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎన్నో సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టడం జరిగిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం తామే అన్ని ఇస్తున్నామని చెప్పుకుంటుందని తెలిపారు. దేశ సంపదను పెంచేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత లోపభూయిష్టంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించకుండా ఇక్కడి ప్రాంత సాగు భూములకు అన్యాయం చేశారన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలలోని 2.50 లక్షల ఎకరాలు సాగునీరందే అవకాశం ఉండేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం కోసం డీపీఆర్ ఇస్తే కేంద్రంతో మాట్లాడతామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఎంపి నగేష్ మాట్లాడుతూ జీవో 49తో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హహాంలోనే కన్జర్వేషన్ ఫారెస్టుకు బీజం పడిందన్నారు. జీవో తీసుకు వచ్చింది, నిలుపుదల చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు హంతకులే సంతాపసభలు పెట్టినట్లు ఉందన్నారు. జీవో విడుదల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లె ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ జీవో 49 రద్దయ్యే వరకు ఉద్యమిస్తామన్నారు. కాంగ్రెస పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఆర్‌అండ్‌బీ, ఐటీడీఏలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. మున్సిపాలిటీ కార్మికులకు వేతనాలు ఇవ్వని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని చెప్పారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం అవినీతిపై ఎండగడతామని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, మాజీ ఎంపీ వెంకటేష్‌నేత, వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ నాగేశ్వర్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ నాయకులు విజయ్, చెర్ల మురళీ, గోమాస శ్రీనివాస్, కొంగ సత్యనారయణ, మల్లిఖార్జున్ యాదవ్, ఏమాజీ, అంజనేయులుగౌడ్, సొల్లు లక్ష్మి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

# సజావుగా ముగిసిన సీఆర్టీ డెమో ప్రక్రియ

**ఉట్నూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ కాంప్లెక్స్‌లోని పిఎంఆర్‌సి భవనంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సిఆర్‌టి. అభ్యర్థుల డెమో ప్రక్రియ సజావుగా సాగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం నిర్వహించిన డెమో ప్రక్రియను ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలలో ఖాళీగా ఉన్న సిఆర్‌టి పోస్టులను భర్తీ చేసేందుకు డెమో ప్రక్రియ నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి 96 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 90 మంది హాజరయ్యారని తెలిపారు.





తుది జాబితాను ప్రకటించి ఖాళీగా ఉన్న పోస్టులలో నియామక ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి(టిడబ్ల్యూ) అంబాజీ, ఆసిఫాబాద్ డిడి(టిడబ్ల్యూ) రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# రెండు రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు

- ధాన్యం అక్రమ విక్రయానికి పాల్పడిన చర్యలు తప్పవు
- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన రెండు రైస్ మిల్లుల యాజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య బుధవారం తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ లోని శ్రీసాయి మణికంఠ ట్రేడర్స్ లో 2022-23, 2023-24 యాసంగి సీజన్ లకు సంబంధించి 4, 108 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప శ్రావణ్ కుమార్, కేతిరెడ్డి అనిల్ రెడ్డిలపై హాజీపూర్ పోలీస్ స్టేషన్ లలో వివిధ సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఇట్టి ధాన్యం విలువ జరిమానాతో కలిసి రూ. 14.86 కోట్లు ఉందని తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీరాజ రాజేశ్వరి ట్రేడర్స్ మిల్లు 2022-23, 2023-24 వానాకాలం, 2024-25 కు సంబంధించి 8,578 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప సంతోష్ కుమార్, కేతిరెడ్డి మల్లారెడ్డి లపై హాజీపూర్ పోలీస్టే స్టేషన్ లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ధాన్యం విలువ జరిమానాతో కలిసి 30.57కోట్ల రూపాయలు ఉందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యంను పక్కదారి పట్టించిన 17 రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా మిల్లుల నుంచి వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ముగ్గురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

**జైపూర్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు వారితో అమర్యాదగా ప్రవర్తించి అటు సమాజానికి, ఇటు శాఖకు తలవంపులు తీసుకొచ్చారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు జైపూర్ ఠాణా హెూంగార్డు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌పై వేర్వేరుగా సస్పెన్షన్ వేటు వేశారు. ఈ అంశం స్థానికంగా చర్చకు దారి తీసింది. హోంగార్డు మనోహర్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ లకు సీసీ కార్నర్‌కు చెందిన ఓ మహిళతో పరిచయం ఉంది. హెూంగార్డు తనను వేధిస్తున్నాడంటూ ఆమె సీసీసీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో హెూంగార్డును మూడు నెలల కిందట విధుల నుంచి తప్పించారు. ఈ వ్యవహారంలో తనకు జరిగిన అన్యాయంపై హెూంగార్డు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన అధికారులు 20 రోజుల క్రితం హెడా కానిస్టేబుల్ ప్రసాద్‌ను సస్పెండ్ చేశారు. కాగా, ఇదే స్టేషన్‌లోని మరో కానిస్టేబుల్ మాజీద్.. ఓ మహిళా కానిస్టేబుల్‌కు ఫోన్‌లో తప్పుడు సందేశాలు పంపించడంతో బాధితురాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం క్రమశిక్షణ చర్యలలో భాగంగా మాజీదు సస్పెండ్ చేశారు. ఒకే ఠాణాలోని ముగ్గురు పోలీసులు విధుల నుంచి తొలగింపునకు గురికావడంతో సిబ్బంది క్రమశిక్షణపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై సంబంధిత పోలీసు అధికారిని వివరణ కోరగా సస్పెన్షన్ విషయం వాస్తవమేనన్నారు.

# ముఖ హాజరు పేరిట బురిడీ

## 82 మంది పంచాయతీ కార్యదర్శులకు శ్రీముఖాలు జారీ

**నిర్మల్, ఆగస్టు 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పలువురు పంచాయతీ కార్యదర్శుల ముఖ హాజరు పేరిట తమ సొంత శాఖను బురిడీ కొట్టించిన వ్యవహారం చర్చనీయాంశమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల పంచాయతీ కార్యదర్శులు డీఎస్ఆర్ యాప్‌తో నకిలీ ముఖ హాజరును నమోదు చేసి పట్టుబడిన సంగతి తెలిసిందే. ఇదే తరహాలో జిల్లాలోని కొంతమంది పంచాయతీ కార్యదర్శులు తప్పుడు ముఖ హాజరుతో విధులకు హాజరుకాకుండానే హాజరైనట్లు యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడైంది. జిల్లా అధికారులు ప్రాథమికంగా విచారణ జరిపి ఇప్పటికే అయిదుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెన్షన్ చేసిన విషయం తెలిసిందే. నకిలీ ముఖ హాజరులో చాలా మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో అధికారులు లోతుగా విచారణ జరిపారు. తాజాగా అధికారుల విచారణలో జిల్లాలో మరో 82 మంది పంచాయతీ కార్యదర్శులు నకిలీ ముఖ హాజరుతో యాప్లో అప్లోడ్ చేసినట్లు తేలింది. ఈ మేరకు వీరందరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శ్రీముఖాలు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. మరికొంత మందిపై క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. సొంత శాఖను బురిడీ కొట్టించిన వ్యవహారం నిర్మల్ జిల్లాలోని ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది.